# జనవాహిని

ఎడిటర్: పెద్ది సౌమ్య  పబ్లిషర్ : తెలంగాణ  శనివారం 04-5-2024  సంపుటి :1  సంచిక :09  పేజీలు : 8  వెల : 5-00


## శరవేగంగా 'కన్నప్ప'.. ఆ పాత్ర షూటింగ్ పూర్తి




# పతంగితో కమలం ఢీ

- పంతం.. నీదా..!? నాదా..!?
- హైదరాబాద్ లోక్‌సభలో ఉత్కంఠ పోరు
- ఐదోసారి గెలుపునకు అసదుద్దీన్ పావులు
- ముస్లిం కోటలో బీజేపీ ఖాతా
- తెరవాలని మాధవీలత పట్టు
- ఇక్కడి ఫలితంపై దేశవ్యాప్తంగా ఆసక్తి





హైదరాబాద్ సిటీ, మే 3 **జనవాహిని**
పార్లమెంటు ఎన్నికలు వచ్చినప్పుడు హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పేరు చెప్పగానే.. 'ఆ.. అక్కడ మజ్లిసే గెలుస్తుంది' అనే మాట సర్వసాధారణంగా వినిపించేది! సలావుద్దీన్ ఒవైసీ, బద్దం బాల్‌రెడ్డి, ఆలె నరేంద్ర కాలంలో పోటాపోటీ నెలకొన్నా..అసదుద్దీన్ బరిలోకి దిగినప్పటి నుంచి గత రెండు దశాబ్దాలుగా ఆయనకు తిరుగులేదు. కానీ, ఇప్పుడు అక్కడ పూర్తి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. మజ్లిస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోటీ నువ్వా నేనా అన్నట్లు మారింది. ఇరు పార్టీల అభ్యర్థుల మధ్య మాటలు తూటాల్లా పేలుతు న్నాయి. ప్రసంగాలతోనే కాదు..
హావభావాలతోనూ ఇరువురూ రక్తి కట్టిస్తున్నారు. ప్రచారంలో భాగంగా మజ్లిస్ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ తమ పార్టీ గుర్తు పతంగిని ఎగరేస్తున్నట్లు చూపిస్తే.. ఎగురుతున్న గాలిపటాన్ని కాట్ (కట్) చేస్తున్నట్లు బీజేపీ అభ్యర్థి మాధవీలత అభినయిస్తున్నారు. ఇరువురి ప్రచార శైలి సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అవుతోంది. అందుకే, ఈసారి హైదరాబాద్ పార్లమెంటు ఎన్నికపై జాతీయ స్థాయిలోనూ ఉత్కంఠ నెలకొంది. నిజానికి, ఇక్కడ బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు కూడా బరిలో నిలిచినా.. బీజేపీ, మజ్లిస్ మధ్యే ముఖాముఖి పోటీ నెలకొంది.

# పనిచేసేటోళ్లు ఎవరైనా ఒట్లు పెడతారా?

- తొండి చేసేటోళ్లే ఒట్లు పెట్టుకుంటరు!
- రుణమాఫీపై ఏ ఊరికి పోతే ఆ దేవుడిపై
- రేవంత్ ఒట్లు పెట్టుకోవడం ఏమిటి?
- 1,32,000 మందికి మేం దళితబంధు
- నిధులు జమచేస్తే ఈ సర్కారు లాక్కుంది
- సింగరేణి సంస్థను ఊడగొడతారు జాగ్రత్త
- నా బస్సు యాత్రతో ప్రత్యర్థి నేతల్లో వణుకు
- అందుకే కుమ్మక్కై నిలువరించేందుకు కుట్ర
- కేంద్రంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమే: కేసీఆర్
- గోదావరిఖనిలో బీఆర్ఎస్ అధినేత రోడ్ షో



పెద్దపల్లి, మే 3 **జనవాహిని**
: రుణమాఫీ చేస్తానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ఊరికి పోతే ఆ ఊరి దేవుడి మీద ఒట్టు పెడుతున్నారని... పనిచేసేవారెవరైనా దేవుళ్ల మీద ఒట్లు పెడతారా? అని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తొండి చేసేటోళ్లే ఒట్లు పెట్టుకుంటారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో కరెంటు కోతలు లేవని.. తాము గోదావరిని సజీవధారగా మార్చామని, ఇప్పుడేమో పక్కనే గోదావరిఖనిలో మంచినీళ్లు రెండ్రోజులకోసారి ఇస్తున్నారని.. అవీ మురికినీళ్లేనని విమర్శించారు. "ఐదు నెలల క్రితం రాష్ట్రం ఎట్లుండె? ఇప్పుడెట్లుంది? దీనికి కారణం ఎవరు? ఎవరి చేతగానితనం?" అని ప్రశ్నించారు. అదానీకి మోదీ ఓడ రేవులు, ఎయిర్ పోర్టులను అప్పగిస్తే.. ఆ అదానీతో రేవంత్ తెలంగాణకు రండి అంతా దోచుకుపోండి అంటూ దావోసలో ఒప్పందాలు చేసుకున్నారని ఆరోపించారు.

# సునీత, వైఎస్ షర్మిల పిటిషన్లపై హైకోర్టు కీలక ఆదేశాలు




అమరావతి: **జనవాహిని,**వివేకా హత్య కేసులో వైకాపా అధ్యక్షుడు, ఆ పార్టీ నేతలపై ఎన్నికల ప్రచారంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి మాట్లాడొద్దంటూ కడప జిల్లా కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 16న జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన వ్యాజ్యాలపై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ వివేకా కుమార్తె నర్రెడ్డి సునీత, ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, పులివెందుల తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి హైకోర్టులో వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశారు. పిటిషనర్ల తరపున మురళీధర్‌రావు, గూడపాటి వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. కడప జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలపై జిల్లా కోర్టులో కూడా సునీత తదితరులు అప్పీల్ పిటిషన్లు దాఖలు చేశారు. సాధ్యమైనంత త్వరగా ఆ వ్యాజ్యాలపై విచారణ జరిపి, ఈనెల 8వ తేదీలోపు తగు నిర్ణయం తీసుకోవాలని జిల్లా కోర్టుకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టులో వేసిన వ్యాజ్యాలపై విచారణను ముగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## 5 నెలల్లోనే కాంగ్రెస్ మార్కు అవినీతి

- గాడిద గుడ్డు' పాలనే
- తెలంగాణలో రేవంత్ సర్కారు చేస్తున్నది అదే..
- ఎక్కడికెళ్లినా గాడిద గుడ్డుతో ప్రచారం
- హామీల అమలుకు బదులు ప్రజలకు అదే ఇస్తున్నారు..
- రాష్ట్రంలో మార్పు అంటే ఇదేనా?: కిషన్ రెడ్డి..
- రిజర్వేషన్లపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం: లక్ష్మణ్



హైదరాబాద్, మే 3**జనవాహిని**
: తెలంగాణలో 'గాడిద గుడ్డు' పాలన సాగుతోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డి అన్నారు. ఇంతకుముందు కేసీఆర్ హామీలిచ్చి మసిపూసి మారేడుకాయ చేసేవారని,. ఇప్పుడు రేవంత్ రెడ్డి హామీల అమలు బదులు గాడిదగుడ్డు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ ఎక్కడకు వెళ్లినా చెయ్యి గుర్తు బదులు గాడిద గుడ్డును తలపై పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్.. చెయ్యి గుర్తు నుంచి గాడిద గుడ్డు గుర్తుకు మారినట్లుందని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే కాంగ్రెస్ అవినీతి మార్కును చూపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కల్వకుంట్ల పాలన పోయి.. సోనియా కుటుంబ పాలన వచ్చిందని, మార్పు అంటే ఇదేనా? అని రేవంత్‌ను నిలదీశారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.

# రాష్ట్రంలో మండుతున్న ఎండలు..



హైదరాబాద్ : ;**జనవాహిని**
రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగకు ప్రజలు విలవిలలాడిపోతున్నారు. మండుటెండలకు ఉక్కపోత కూడా తీవ్రమైంది. దీంతో జనాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇవాళ రాష్ట్రంలో 46 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. పెద్దపల్లి జిల్లాలోని మంథనిలో 46.7, జగిత్యాల జిల్లాలోని నేరెళ్లలో 46.7, సూర్యాపేట జిల్లాలోని మునగాలలో 46.7, ఖమ్మం జిల్లాలోని పమ్మిలో 46.7, నల్లగొండ జిల్లా కామారెడ్డిగూడెంలో 46.6, మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్‌లో 46.5, కరీంనగర్ జిల్లాలోని వీణవంకలో 46.5, మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రంలో 46.4, నారాయణపేట జిల్లా ఉట్కూరులో 46.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.
ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా భానుడు తన ప్రతాపం చూపించాడు. సూర్యాపేట జిల్లా మునగాలలో అత్యధికంగా 46.7 డిగ్రీలు, నల్లగొండ జిల్లా కామారెడ్డిగూడెంలో 46.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా, మరో 29 ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైన ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సూర్యాపేట జిల్లాలో 17 ప్రాంతాల్లో, యాదాద్రి జిల్లాలో 6 ప్రాంతాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

# బీజేపీ నేతలు నోరు తెరిస్తే అబద్ధాలే

- గుజరాత్‌కు అనేక ప్రాజెక్టులు, భారీ నిధులు
- తెలంగాణకు ఏవీ ఇవ్వరు.. పైగా రద్దు చేస్తారుల
- బీజేపీకి వేసే ప్రతి ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్లే
- బీజేపీతో బీఆర్ఎస్ మిలాఖత్.. రాజ్యాంగాన్ని
- మార్చే విషయంలో వారిది ఒకటే విధానం
- ట్విటర్ టిల్లూ కేటీఆర్ మోదీని ఎందుకు ప్రశ్నించరు
- 1, 2 సీట్లొస్తే మోదీకి అమ్ముదామని కేసీఆర్ యత్నం
- మా ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంటుంది
- జగిత్యాల, సిరిసిల్ల కాంగ్రెస్ సభల్లో సీఎం రేవంత్‌రెడ్డి

పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల, మే 3**జనవాహిని** గత ఏడాది డిసెంబరులో జరిగిన సెమీఫైనల్స్‌లో బిల్లా, రంగాలను ఓడించామని.. ప్రస్తుతం జరుగుతున్న ఫైనల్స్‌లో మోదీ, అమిత్‌షాలను ఓడిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సెమీఫైనల్స్‌లో బీఆర్ఎసను బొందపెట్టాం, లోక్‌సభ ఎన్నికల ఫైనల్స్‌లో బీజేపీని ఓడిద్దాం అంటూ కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. బిల్లారంగాలంటే ఎవరో కాదు



హరీశ్‌రావు, కేటీఆర్ అని, బీఆర్ఎస్ అంటే బిల్లా రంగా సమితి అని ఎద్దేవా చేశారు. మోదీ, అమిత్‌షాలను మనువాద సిద్ధాంతం ఆవహించిందని, దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం తలెత్తిందని హెచ్చరించారు. పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని జగిత్యాల జిల్లా రాజారాంపల్లిలో, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభలకు సీఎం హాజరై ప్రసంగించారు.

# అమేఠీలో నామినేషన్ వేసిన కిషోరీ లాల్ శర్మ



లక్నో, మే 3: అమేఠీ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిషోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. శుక్రవారం అమేఠీ రిటర్నింగ్ అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు.అయితే అమేఠీ, రాయ్ బరేలీ నుంచి రాహుల్, ప్రియాంక గాంధీలు బరిలో దిగుతారంటూ నిన్న మొన్నటి వరకు ఊహగానాలు ఊపందు కొన్నాయి.ఇంకా చెప్పాల టే.. గాంధీ కుటుంబానికి ఈ రెండు లోక్‌సభ స్థానాలు కంచుకో టలన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల నుంచి వీరిద్దరు బరిలో దిగుతున్నారంటూ... అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో ఓ ప్రచారం అయితే ఓ రేంజ్‌లో వైరల్ అయింది.ఆ క్రమంలో అమేఠీ, రాయ్‌బరేలీ 'అభ్యర్థుల' ఎంపికపై పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే కసరత్తు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ బుధవారం ప్రకటించారు. ఆ యా స్థానాలకు అభ్యర్థుల ఎంపిక 24 లేదా 30 గంటల్లో తేలుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.
దీంతో గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న కిషోరీ లాల్ శర్మను అమేఠీ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. మరోవైపు రాయ్‌బరేలీ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ పోటీ చేయనున్నారని ప్రకటించింది. ఇక కేరళలోని వాయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ పోటీకి దిగారు.ఆ లోక్‌సభ స్థానానికి ఇప్పటికే ఎన్నికలు జరిగాయి. అయితే అమేఠీ ఎంపీ అభ్యర్థిగా గాంధీ కుటుంబంలోని వ్యక్తిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో కాంగ్రెస్ పార్టీపై బీజేపీ అగ్రనేతలు వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు..అందుకే వారు మరో స్థానాన్ని ఎంచుకున్నారని బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ క్రమంలో గాంధీ కుటుంబంలోని వారిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో.. ఎన్నికల ముందే ఓటమి తథ్యమని గాంధీ కుటుంబం అర్థమైందని బీజేపీ నేతలు ఆరోపణలు సంధిస్తున్నారు.

# చెస్, రాజకీయాల్లో రాహుల్ నిష్ణాతుడు



న్యూఢిల్లీ: అమేథీ నుంచి రాయబరేలికి రాహుల్ గాంధీ పారిపోయారంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సహా పలువురు బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ పార్టీ కొట్టివేసింది.చెస్ రాజకీయాల్లో నిష్ణాతుడైన ఆటగాడుగా రాయబేరిలి నుంచి పోటీ చేయాలని రాహుల్ తీసుకున్న నిర్ణయం బాగా ఆలోచించి తీసుకున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, కమ్యూనికేషన్ ఇన్‌చార్జ్ జైరామ్ రమేష్ చెప్పారు."ఆయన రాజకీయాలు, చెస్‌లో అనుభవజ్ఞుడైన ఆటగాడైన విషయం గుర్తుంచుకోండి. విస్తృత సంప్రదింపుల అనంతరం పార్టీ విస్తృత వ్యూహంలో భాగంగా ఒక నిర్ణయం తీసుకుంది" అని జైరామ్ రమేష్ తెలిపారు. రాయబరేలి నియోజకవర్గానికి ఇందిరాగాంధీ, సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహించారని, అదేమీ వారసత్వం కాదని, అది బాధ్యత అని, విద్యుక్త ధర్మమని జైరామ్ రమేష్ తెలిపారు. గాంధీ కుటుంబం విషయానికి వస్తే అమేథీ-రాయబరేలికి మాత్రమే ఆ కుటుంబానికి పరిమితం కాదన్నారు. ఉత్తరాది నుంచి దక్షిణాది వరకూ యావద్దేశంపై గాంధీ కుటుంబానికి గట్టి పట్టు ఉందని చెప్పారు. రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్ నుంచి మూడు సార్లు, కేరళ నుంచి ఒకసారి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారనీ, వింధ్యాస్ దిగువన సింగిల్ సీటు నుంచి పోటీకి ప్రధానమంత్రి ఎందుకు ధైర్యం చేయలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల సుదీర్ఘ పోరాటంలో మరిన్ని పావులు కూడా కదపునున్నట్టు కాంగ్రెస్ పార్టీ సంకేతాలి చ్చింది.దీనికి ముందు రాహుల్ గాంధీ రాయబరేలి అభ్యర్థిత్వంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. కాంగ్రెస్ అగ్రనేతలు ఓటమి భయంతో పోటీకి దూరంగా ఉండబోతున్నారని పార్లమెంటులో ఆనాడే చెప్పానని అన్నారు. అమేథీ నుంచి పోటీకి బయటకి రాయబరేలికి రాహుల్ పారిపోతున్నాడని కూడా చెప్పానని అన్నారు. అందరినీ భయపడద్దని చెప్పే ఆ పార్టీకి ఇప్పుడు తాను భయపడొద్దు.. .పారిపోవద్దు... అని చెప్పదలచుకున్నానని వ్యాఖ్యానించారు. అమేథీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సైతం రాహుల్ రాయబేరిలి నుంచి పోటీకి దిగడంపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. రాయబరేలి నుంచి రాహుల్ ఎన్నికల బరిలోకి దిగడం అమేథీ ప్రజల విజయమని అన్నారు. అమేథీలో ఆయనకు ఓటమి తప్పదని కాంగ్రెస్ పార్టీ ముందే ఒప్పుకున్నట్టు అయిందని చెప్పారు.


# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నిక రదు

## - హైకోర్టు సంచలన తీర్పు




బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నిక రద్దు చేస్తూ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నిక చెల్లదని ప్రకటించింది.కాంగ్రెస్ నేత పాతిరెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి హై కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తీర్పును వెలువరించింది.తెలంగాణ మేనిఫెస్టో విడుదల చేసిన టి-కాంగ్రెస్.. 5 న్యాయాలు, ప్రత్యేక హామీలుదండె విఠల్ ఎమ్మెల్సీ ఎన్నికను హైకోర్టు రద్దు చేసింది. అంతే కాకుండా ఆయనకు రూ. 50 వేల జరిమాన విధించింది. ఆదిలాబాద్ ఎమ్మెల్సీగా దండె విఠల్ 2022 లో ఎన్నికయ్యారు. అయితే ఎమ్మెల్సీకి నామినేషన్ వేసిన తన పేరిట ఫోర్జరీ సంతకాలతో నామినేషన్ ఉపసంహరణ పత్రాలు ఇచ్చారని రాజేశ్వర్ రెడ్డి హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు తీర్పునిచ్చింది

# అలా చేస్తే తెలంగాణ అగ్ని గుండమే అవుతుంది



నాగర్‌కర్నూల్ : రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలను కుదించి 15 జిల్లాలుగా పునర్విభజన చేస్తే రాష్ట్రం అగ్నిగుండం మారుతుందని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.శుక్రవారం నాగర్‌క ర్నూల్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం కేసీఆర్ పాలనలో 10 జిల్లాలుగా ఉన్న రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా పునర్విభజనచేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని 15 జిల్లాలను కుదించే అవకాశం ఉందన్నారు.కొత్త జిల్లాల కేంద్రంగా పాలన సవ్యంగా సాగుతున్నదని, మళ్లీ జిల్లాల సంఖ్యను కుదిస్తే కొత్త సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. నాలుగు జిల్లాలుగా ఉన్న ఉమ్మడి పాలమూరును రెండు జిల్లాలుగా మార్చే అవకాశం ఉందన్నారు. ఇదే జరిగితే జోగులాంబ గద్వాలను మహబూబ్ నగర్ జిల్లాలో వనపర్తిని నాగర్ కర్నూలు జిల్లాలో కలిపి అవకాశం ఉందన్నారు. జిల్లాల మార్పుకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తామన్నారు.

### ప్రాంతేతరుడైన మల్లు రవిని ఓడించాలి

ప్రాంతేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని ఓడించాలని ప్రజలను కోరారు. రెండుసార్లు ఎంపీగా గెలిచినా ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఆయన సోదరుడు ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఎలాగైనా గెలిపించుకోవాలని ఎన్నికల్లో డబ్బులు విచ్చలవిడిగా పంచే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. మల్లురవిని గెలిపిస్తే ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు నోట్ల కట్టలు తీసుకుపోయే వ్యక్తిగా మిగులుతాడు తప్పా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడని తెలిపారు. ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన తాను, గురుకులాల కార్యదర్శిగా పేద బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం కృషిచేసి, వేలాది మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దానన్నారు. స్థానికుడైన తనకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### మత విభేదాలు సృష్టించే బిజెపిని ఓడిద్దాం

బీజేపీ మతాల మధ్య విద్వేషాలు రగిలిస్తుందన్నారు. ఇంటింటికి అయోధ్య రామాలయం అక్షింతలు పంపుతూ హిందూ ధర్మాన్ని తామే రక్షిస్తున్నామనట్లు ప్రకటనలు చేస్తున్నారన్నారని విమర్శించారు. అయోధ్య రామ మందిరం కంటే ముందే దేశంలో కోట్లాది రామ మందిరాలు ఉన్నాయని అన్నారు. కేంద్రంలో 400 ఎంపీ స్థానాలతో అధికారంలోకి వస్తే, రాజ్యాంగాన్ని రద్దుచేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్లను తొలగిస్తుందని హెచ్చరించారు. కర్ణాటక సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అనేక మంది అమ్మాయిలను వేధించి, అత్యాచారాలకు పాల్పడిన రేపిస్టుకు ఎన్నికల్లో మద్దతు ఇచ్చి, సాక్షాత్తు నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు.

# మనోహర్ ను టీడీపీ ముంచేనా, గెలిపించేనా - గ్రౌండ్ రిపోర్ట్..!!



ఏపీలో పార్టీల ముఖ్య నేతల నియోజకవర్గాల్లో ఆసక్తి కర రాజకీయం కొనసాగుతోంది. కూటమి పార్టీలకు చెందిన ప్రధాన నేతల నియోజకవర్గాల్లో వైసీపీ ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్ పోటీ చేస్తున్న తెనాలి నియోజకవర్గంలో సమీకరణాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. టీడీపీ సహకారం పైన ఇంకా అనుమానాలు వీడలేదు. మనోహర్ ను గెలిపించుకోవటం పవన్ కు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. దీంతో, తెనాలి కేంద్రంగా కొత్త రాజకీయం మొదలైంది. మనోహర్ కు కలిసొచ్చేనా తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలుపొందారు. స్పీకర్ గా పని చేసారు. ప్రస్తుతం జనసేనలో పవన్ తరువాత ఆయనే కీలక నేతగా ఉన్నారు. టీడీపీ, జనసేన పొత్తు విషయంలోనూ ముఖ్య భూమిక పోషించారు. ఇప్పుడు టీడీపీ, బీజేపీ మద్దతుతో మరోసారి తెనాలి బరి నుంచి పోటీ చేస్తున్నారు. వైసీపీ తరఫున రెండోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పోటీలో ఉన్నారు. తెనాలిలో ఎవరు గెలిస్తే ఆ పార్టీకే అధికారం దక్కుతుందనే సెంటిమెంట్ ఉంది. 1983 ఎన్నికల నాటి నుంచీ ఇది ఆనవాయితీగా వస్తోంది. అభ్యర్థులిద్దరూ ఒకే సామాజిక వర్గం.నియోజకవర్గంలో ఎస్సీ, కాపు, కమ్మ సామాజిక వర్గాలది కీలక పాత్ర. తటస్థంగా ఉండే ఆర్యవైశ్యుల ఓట్లు నిర్ణయాత్మకంగా ఉంటాయి.హోరాహోరీ పోరు నాదెండ్ల మనోహర్ కు సౌమ్యుడు, వివాదరహితుడుగా పేరుంది. కాపు, కమ్మ సామాజికవర్గాల ఓట్లు ఎక్కువగా ఉండడం. ప్రభుత్వంపై వ్యతిరేకత కలిసొచ్చే అంశాలుగా ఉన్నాయి. అయితే..నియోజవకర్గంలో అందుబాటులో ఉండరనే ప్రచారం ఉంది. మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ వర్గీయుల్లో కొంత అసంతృప్తి కనిపిస్తోంది. పవన్ తెనాలి ప్రచార సమయంలోనూ రాజా పాల్గొనలేదు. చంద్రబాబు సైతం మనోహర్ కు మద్దతుగా తెనాలిలో ప్రచారం చేసారు., అయితే, వైసీపీ అభ్యర్ది శివకుమార్ కు స్థానికంగా గుర్తింపు ఉంది. అందరికీ అందుబాటులో ఉంటారనే పేరుంది. వైసీపీ తరపున గెలిచినా టీడీపీ వారికీ పనులు చేసిపెట్టడంతో పాటుగా స్థానిక సామాజిక సమీకరణాలు కలిసి వస్తాయనే నమ్మకం ఉంది.

# ఏపీలో మారబోతున్న అధికారం.. ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు



ఏపీలో మే 13న సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఫలితాలు విడుదల కానున్నాయి. దీంతో అన్ని పార్టీలు ప్రచారం నిర్వహిస్తున్నాయి బీజేపీ, టీడీపీ, జనసేన కలిసి ఎన్నికల్లో పోటీ చేయబోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. రాష్ట్రంలో పలు చోట్ల పర్యటించి కూటమి తరపున ప్రసంగించనున్నారు. ఇప్పడికే షెడ్యూల్ ఖరారు అయింది. రాష్ట్రంలో ప్రధాని పర్యటన నేపథ్యంలో కూటమి నేతలు సర్వం సిద్ధం చేస్తున్నారు. జనసమీకరణతో పాటు భారీ బహిరంగ సభలకు ఏర్పాట్లు చేస్తున్నారు.మరోవైపు ఏపీలో మార్పు చోటు చేసుకోబోతున్నాయని సర్వేలు చెబుతున్నాయి. దీంతో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ టీవీ చానల్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఏపీ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. ఆ రాష్ట్రంలో మిత్రపక్షాలను కలుపుకుని వెళ్తామని ప్రధాని తెలిపారు. తెలంగాణ ఎన్నికలపై ఆయన స్పందించారు. తెలంగాణలో బీజేపీకి మంచి ఫలితాలు రాబోతున్నాయని చెప్పారు. ఏ పని జరగాలన్నా కమిషన్ ఇవ్వాల్సిందేనన్నారు. తెలంగాణలో ప్రస్తుతం డబుల్ ఆర్ ట్యాక్స్ నడుస్తోందని ప్రధాని మోడీ విమర్శలు చేశారు

## దారుణం.. ఆస్తి కోసం భర్తను గొలుసులతో బంధించి హింసించిన భార్య



హైదరాబాద్ : మేడ్చల్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఆస్తి కోసంకట్టుకున్న భర్తను గొలుసులతో కట్టేసి భార్య హింసించిన( సంఘటన ఘట్‌కేసర్ మున్సిపాలిటీలోని అంబేద్కర్ నగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పత్తి కృష్ణ(50), భారతి (45) దంపతులు అంబేద్కర్ నగర్‌లో నివాసముంటున్నారు.కాగా రెండు ఫ్లాట్ల విషయంలో వీరి మధ్య గొడవ జరిగింది. భార్యతో పడలేని కృష్ణ సంవత్సరం క్రితం ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. కృష్ణ ఆచూకీ తెలుసుకున్న భార్య భారతి మూడు రోజుల క్రితం అతడిని పట్టుకొచ్చి గొలుసులతో కట్టి ఇంట్లో బంధించింది. విషయం తెలుసుకున్న పోలీసులు వెళ్లి కృష్ణను విముక్తి చేశారు. కాగా, 3 రోజుల నుంచి తనను కొడుతూ బాధలు పెట్టారని పోలీసుల ముందు బాధితుడు బోరున ఏడ్చాడు.

## దక్షిణ భారతంపై మోదీ వివక్ష చూపుతున్నారు: మంత్రి తుమ్మల



ఖమ్మం: లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ (ఒక్క సీట్ కూడా గెలవదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మెజార్టీ పార్లమెంట్ స్థానాలు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు.శుక్రవారం ఖమ్మంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రధాని మోదీ స్థాయి మరచి నిసిగ్గుగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని విరుచుకుపడ్డారు.పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 400 ఎంపీ సీట్లు గెలిచి రిజర్వేషన్ మార్చాలనే కుట్రకు మోదీ ఆలోచన చేస్తున్నరని ఆరోపించారు.అన్ని కులాలు, మతాలు అక్కున చేర్చుకునేలా ఇందిరాగాంధీ పాలన చేశారని కొనియాడారు. దేశంలో టెక్నాలజీ రంగంలో రాజీవ్ గాంధీ బాటలు వేశారన్నారు.ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా దేశ ప్రగతి కోసం రాహుల్ గాంధీ ఉన్నతంగా నిలబడ్డారని తెలిపారు. ప్రపంచంలో భారత్ ఆర్థికంగా నిలబెట్టిన ఘనత కాంగ్రెస్‌దేనని చెప్పారు. బయ్యారం ఉక్కు కర్మాగారం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వాగ్దానాలు మోదీ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. విద్వేషాల పునాదుల మీద ఉత్తర భారతంపై ప్రేమ.. దక్షిణ భారతం పట్ల వివక్షగా మోదీ పాలన చేస్తున్నారని ధ్వజమెత్తారు. అవినీతి కేసులు నుంచి బయట పడటం కోసం బీఆర్ఎస్ బీజేపీతో లాలూచీ పడుతోందని మండిపడ్డారు.న్యాయవాది వామనరావు దంపతుల హత్య కేసు నిందితులకు సుప్రీం నోటీసులురేవంత్ రెడ్డినీ టచ్ చేయడానికి వీలు లేకుండా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు.

# కరీంనగర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ టవర్స్ రోడ్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు , మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరెపల్లి మోహన్ ఇతర ముఖ్య నేతలు..



కరీంనగర్ జిల్లా (జనవహిణి బ్యూరో భానుబాబు)

మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు గారిని గెలిపించండి..

మీ అందరి ఆశీర్వాదం తో డిసెంబర్ లో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది .. అక్కా చెల్లలకు 500 కి గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం.. కొంతమంది కి 500 కి గ్యాస్ సిలిండర్ వస్థలేదు అంటున్నారు.. ఎమ్.ఆర్. ఓ.ఆఫీస్ కి వెళ్లి పిర్యాదు చేయండి.. పాత బకాయిలు తో సహా ఇస్తాం..

గ్యాస్ కి 920 తీసుకుంటారు.. 420 వాపస్ అకౌంట్ లో పడతాయి..ఆర్టీసి లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం .200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం

10 లక్షల ఆరోగ్య శ్రీ అందించాం..

మేము హామీ ఇచ్చినట్టు ఎన్నికల కోడ్ పూర్తికాగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తాం..

మహాలక్ష్మి కింద మహిళలకు 2500 ఇస్తాం..

గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరీంనగర్ లో 10 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇప్పించాం..

కేసిఆర్ ప్రభుత్వం లో గంగుల కమలాకర్ మంత్రిగా ,ఎమ్మెల్యేగా ఒక్కరికీ కూడా డబుల్ బెడ్రూం ఇవ్వలేదు..మేము నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నాం..గత ప్రభుత్వం లో కొత్త పెన్షన్లు ఇవ్వలేదు...కొత్తగా పెన్షన్లు ఇస్తాం.. ఇప్పుడున్న పెన్షన్లు 4000 చేస్తాం..బీజేపీ , బిఆర్ఎస్ లకు ఓటు వేసి వృదా చేసుకోవద్దు..మేము 5 సంవత్సరాలు అధికారంలో ఉంటాం..మమ్మల్ని ఆశీర్వదించండి .మీకు అండగా ఉంటాం.. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత జిల్లా మంత్రి గా నాది .మేము మాట ఇచ్చమంటే కట్టుబడి ఉంటాం..2004-14 మధ్య ప్రతి హామీ నెరవేర్చాము.ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఇస్తాం.బండి సంజయ్ హిందువులు అంటున్నాడు..శివాలయం , హనుమాన్ టెంపుల్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ కి ఏమైనా ఇచ్చాడా..కాంగ్రెస్ పార్టీ మాత్రమే మీ అందరికీ న్యాయం చేస్తుంది.మన ఎంపి వందల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నాడు..రాజీవ్ చౌక్ నుండి అడుగుతున్న నిన్ను బీజేపీ అధ్యక్ష పదవి నుండి అవినీతికి పాల్పడ్డావని తీసేశారు .భార్య మంగళ సూత్రాలు అమ్ముకున్న అన్నావు..ఈరోజు వందల కోట్లు ఎక్కడి నుండి వచ్చావు..వినోద్ కుమార్ స్థానికేతరులు.. ప్యాక్ ఐపోయాడు.

కాంగ్రెస్ ప్రచారం ప్రారంభం కాగానే మండలాల్లో జరుగుతున్న ప్రచారం చూసి బండి సంజయ్ అసహానికి గురవుతున్నాడు..కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రకటించక ముందు బండి సంజయ్ నాదే రాజ్యం అనుకున్నాడు..నువ్వు చేసిన ఆరోపణలు నిజం అయితే మహ లక్ష్మి టెంపుల్ దగ్గర కి పచ్చి బట్టలతో రా

నీలాగా శానిటేషన్ కాంట్రాక్టర్ల దగ్గర పైసలు తిన్న వెదవను కాదు.. రాజకీయంగా రా ఎదుర్కొందాం..

ఈ జిల్లాకు సంబంధం లేని వ్యక్తితో మాట్లాడుస్తూన్నావ్.రాజేందర్ రావు గారి తండ్రి జగపతి రావు గారు ఈ జిల్లా కి అభివృద్ధి చేయలేదా .రాజేందర్ రావు గారు చదువుకున్న వ్యక్తి.. అనామకుడు అంటున్నావ్.రాజేందర్ రావు పీజీ చేశాడు.నీలాగా అన్నమాల యూనివర్సిటీ అని రాసుకోలేదు.. నువ్వు పదవ తరగతి పాస్ అయినవో .. ఫెయిల్ అయినవో తెలియదు..

నువ్వు ఇంగ్లీష్ మాట్లడగలవా..?

నీకు హిందీ ,ఇంగ్లీష్ రాదు.. పార్లమెంట్ లో ఏం మాట్లాడతావు..మన సమస్యలు దేశానికి తెలియాలంటే హిందీ ,ఇంగ్లీష్ రావాలి..

బోడగుండు అన్నాడు అంటున్నావ్.. నీ గుండు తో మాకేం సంబంధం..నీ బీజేపీ ఏం చేసిందని గాడిద గుడ్డు అన్నారు ముఖ్యమంత్రి గారు.. నువ్వు ఏం చేశావో అది చెప్పు..

ఏది పడితే అది అసహనం తో మాట్లాడకు తమ్ముడు.. నాకన్నా చిన్నవాడివి ..నీకన్న ముందు ఎంపి అయ్య ..ఆల్ ఇండియా ఎన్.ఎస్.యు.ఐ ప్రెసిడెంట్ అయినా.. నీకన్న ముందు మార్క్ ఫెడ్ చైర్మన్ గా చేసా..ఏది పడితే అది మాట్లాడకు జాగ్రత్త.. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు..ఎట్లా పడితే అట్లా మాట్లాడితే జాగ్రత్త.. చూస్తూ ఊరుకోం..

రాష్ట్ర అధ్యక్షుడిగా ఆకస్మికంగా నిన్ను ఎందుకు తొలగించారు..అవినీతి ఆరోపణలు కాదా..

ఈ జిల్లాకు నువ్వు ఏం చేశావు..

నీ అసహనమైన ఆరోపణలతో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవికి విలువ తగ్గించుకోకు..

ఈ జిల్లాల మంత్రిగా ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే బాధ్యత మాది..10 ఏళ్లలో కేసీఆర్ చేయనిది నాలుగు నెలల్లో మేము చేసినం..మమల్ని ఆశీర్వదించండి... కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి రాజేందర్ రావు గారిని గెలిపించండి..

# మండల వైస్ ఎంపిపి కి పితృ వియోగం

## వైస్ ఎంపిపి కుటుంబాన్ని పరామర్శించిన బోయినపల్లి వినోద్ కుమార్,హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్



(జనవాహిణిరిపోర్టర్)చిగురుమామిడి,

బిమండలంలోని సీతారాంపూర్ ఎంపిటిసి ఎంపిటిసి చిగురుమామిడి వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి గారి తండ్రి బేతి సంజీవ రెడ్డి గారు నిన్న సాయంత్రం శివైక్యం చెందారు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గారు మరియు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ గారు వారి స్వగ్రామం సీతారాంపూర్ లో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు గా సంజీవ రెడ్డి గారి సేవలు చిరస్మరనీయం.ఈ సందర్భంగా హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ రిటైర్డ్ హెడ్ మాస్టర్, ఏంఈఓ గా ఎన్నో సేవలను అందించి ఆయన ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎందరో విద్యార్థుల భవిష్యత్తునీ తీర్చి దిద్ది వాళ్ళ భవిష్యత్ కి పునాదులు వేసిన ఆయన చేసిన సేవలు ఎల్లకాలం గుర్తుండి పోతాయి అని అన్నార ు.బిఅనంతరం బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గారు బేతి సంజీవ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు...ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శ్యామకూర సంపత్ రెడ్డి, మహేందర్ రెడ్డి.ముస్కుల కృష్ణా రెడ్డి,బేతి రాజారెడ్డి మరియు ఎంపిటిసిలు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పదోతరగతి మండల టాపర్ సాధించిన పద్మశాలి ముద్దు బిడ్డని సన్మానించిన చిగురుమామిడి పద్మశాలి సంఘం



(జనవహిణి బ్యూరో భానుబాబు)

ఇటీవల విడుదలైన పదవతరగతి ఫలితాల్లో చిగురుమామిడి మండల వ్యాప్తంగా 10జీపిఏ సాధించిన ఏకైక విద్యార్థిని పద్మశాలి ముద్దు బిడ్డ దాసరి సిరి వైష్ణవ్య ను చిగురుమామిడి మండల పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మధ్యతరగతి పద్మశాలి కుటుంబం నుంచి వచ్చి, ప్రభుత్వ పాఠశాల అయిన మాడల్ స్కూల్ లో విద్యనభ్యసించి పద్మశాలి సమాజానికి కీర్తి ప్రతిష్ఠ తెచ్చిన చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పద్మశాలి ముద్దు బిడ్డ దాసరి సిరి వైష్ణవ్య మండల టాపర్ సాదించినందుకు గాను చిగురుమామిడి మండల పద్మశాలి కుల సంక్షేమ సంఘం అద్యక్షులు వంగర మల్లేశం అద్వర్యంలో దాసరి సిరి వైష్ణవ్య ను ఘనంగా సన్మానించినారు. ఆమెను ప్రోత్సాహించిన తల్లిదండ్రులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత-రమాదేవి లకు అభినందనలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధానక ార్యదర్శి మంచికట్ల కనకయ్య, నాయకులు మోర పద్మనాభం, డిష్ భాస్కర్, బొల్లబొత్తిని రవీందర్, బైరి శ్రీనివాస్, చిమ్మన నాగరాజు, ఎన్నం వెంకటేశం, బల్లు శేఖర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక నగర్ కాలనీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్



పటాన్చెరు (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

భారతీయ జనతా పార్టీ బొల్లారం మున్సిపల్ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని వినాయక నగర్ కాలనీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసారు.రాష్ట్ర పార్టీ మరియు బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షురాలు సి. గోదావరి అంజిరెడ్డి ఆదేశాల మేరకు వినాయక నగర్ కాలనీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ హాజరైయ్యారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి బీజేపీ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించి నరేంద్ర మోడి కి మద్దత్తు తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి డి. స్రవంతి రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి అఖిల్, మాజీ ప్రధాన కార్యదర్శి రోహిత్ సింగ్,మున్సిపల్ పరిధిలోని శక్తి కేంద్ర ఇంచార్జిలు,భూత్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు, భారీ ఎత్తున మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఏకైక సంస్థ పటాన్చెరు నారాయణ విద్యాలయం




పటాన్చెరు( జనవాహిని న్యూస్ ప్రతినిధి (శ్రీనివాస్)-బీ విద్య రంగంలో దూసుకెళ్తున్న ఏకైక సంస్థ పటాన్చెరు నారాయణ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ పదవ తరగతి ఫలితాల్లో తమ సత్తా ను చాటిన విద్యార్థులు మొత్తం 36 మంది విద్యార్థులు ఉన్నారు అందరికీ 9 గ్రేట్ కంటే ఎక్కువ తో అందరూ ఉత్తీర్ణత అయ్యారు ఐదుగురు విద్యార్థులు 10 గ్రేడ్ సాధించారు పటాన్చెరు నారాయణ విద్యా సంస్థ విద్యారంగంలో దూసుకెళ్తుంది అనడానికి ఇదే నిదర్శనం విద్యార్థినీ విద్యార్థులకు ప్రిన్సిపల్ వేణుగోపాలరావు ఏజీఎం ఉదయ్ డి ఎన్ నటరాజన్ విద్యార్థులను అభినందించారు అదేవిధంగా విద్యార్థులు ఇంత చక్కగా విద్య బోధన అందించిన ఉపాధ్యాయులను ఏజీఎం ఉదయ్ కుమార్ ప్రిన్సిపల్ వేణుగోపాలరావు డి ఎన్ నటరాజ్ అభినందించారు ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు మాట్లాడుతూ విద్య రంగంలో అత్యున్నత ఫలితాలు సాధించిన ఏకైక సంస్థ నారాయణ విద్యాలయం అని ఆయన అన్నారు ముమ్మందు మరింత అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు అదేవిధంగా విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.

## ముస్లిం మైనార్టీలతో.. ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు శుక్రవారం సంగారెడ్డి పట్టణం నల్సాబ్ గడ్డ లో ముస్లిం మైనారిటీలను కలిశారు. మైనార్టీ నాయకులు షఫీ హఫీజ్, అజ్జు భాయ్, మోజీబ్, కుతుబ్ లతో కలిసి టీ తాగారు. నల్సాబ్ గడ్డ తోపాటు పట్టణ కేంద్రంలో ఎన్నికలకు సంబంధించి వారితో ముచ్చటించారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులతో ప్రచారం నిర్వహించారు. మైనారిటీలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధితోపాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బబ్బు, ఫయాజ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని మస్జిద్ ను ఎంపీ అభ్యర్థి నీలం మధు సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థితో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. అనంతరం దర్గాలో ప్రార్థనలు చేసి చాదర్ ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజలు సద్దితిన్న రేవు తలవాలి...

## కాంగ్రెస్, బీజేపీ లకు కర్రుకాల్చి వాతపెట్టాలి

(జనవహిణి బ్యూరో భానుబాబు)హుస్నాబాద్ నియోజకవర్గములోని అక్కన్నపేట మండల కేంద్రంలో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తో కలిసి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవిందర్ రావు

హరీష్ రావు కామెంట్స్

ఈ పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణ ప్రజల తల రాతలు మార్చే ఎన్నికలు.

కాంగ్రెస్, బీజేపీ లకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యం...రాష్ట్ర ప్రజలను పట్టించుకోరు.

వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు అన్నారు నూటయాబై రోజులైన కాంగ్రెస్ హామీ ఏమైంది.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ జూటా మాటలు చెప్పింద మహిళలకు 2500లు ఎక్కడ పాయే,మహాలక్ష్మి గ్యారెంటీ మహా మోసం.

రైతులకు 500 భోనస్ ఏమైంది.

4000ల పెన్షన్ హామీ ఎక్కడ పాయే...జనవరి నెలలో పెన్షన్ ఎగ్గొట్టాడు.విద్యార్థులకు 5లక్షల భోరోసా కార్డు..నిరుద్యోగులకు భృతి...పేదలకు ఇళ్ళు ఇవ్వలేదు.కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన బాండ్ పేపర్ల సంగతి ఏమైందిబాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయి.

దేవుళ్ళ మీద ఒట్లు వేసి ప్రజలను మోసం చేస్తున్నారు.

అబద్దాలు చెప్పి ఆగం చేశారు.

కళ్యాణలక్ష్మీ తులం బంగారం ఎక్కడ పాయే.

కాంగ్రెస్ వచ్చాక ధరలు పెరిగాయి.



కేసీఆర్ ఇచ్చిన పథకాలకు ఎగనామం పెడుతున్నారు.

కేసీఆర్ కిట్ బంద్, మంచినీళ్లు వస్తాలేవు.

ప్రజలు మార్పు కోరుకున్నది ఇందుకేనా

గౌరవెల్లి ప్రాజెక్టుకు కాంగ్రెస్ వాళ్లు అడ్డుపడ్డ 8 టీఎంసీల సామర్థ్యంతో పూర్తి చేసి ట్రయల్ రన్ చేసాం.గౌరవెల్లి నిర్వాసితులకు స్పెషల్ ప్యాకేజి ఇచ్చి పూర్తి చేశాము.కాంగ్రెస్ వచ్చాక అన్నీ పథకాలు.. .గోవిందా అయ్యాయి.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కూడా గోవిందా అవుతుంది.ప్రజలంతా ఓట్లు వేసి ఎంపీగా వినోదన్ననే గెలిపించాలి.కాంగ్రెస్ రైతు రుణమాఫీ చెయ్యలేదు.వినోదన్న అభివృద్ధి సాధకుడు.అక్కన్నపేట అభివృద్ధి చెందాలంటే వినోదన్న గెలవాలి.ఐదేళ్లలో బండి సంజయ్ ఏం చెశాడు.బీజేపీ పదేళ్ళలో పెట్రోల్, డీజిల్ దరలు పెంచి ప్రజలపై భారం మోపింది.జీఎస్టీ ద్వారా ప్రజల నడ్డి విరుస్తున్నారు.కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే..తెలంగాణ కు కేసీఆర్ సారే శ్రీరామరక్ష. కేసీఆర్ సీఎం గా ఉన్నన్ని రోజులు ప్రజలు సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్ వచ్చాక కష్టాలు మొదలయ్యాయి.కాంగ్రెస్ పాలనలో కరెంటు, సాగునీళ్లు బంద్ అయ్యాయి.ప్రజలంతా వినోదన్నను ఆశీర్వదించాలకసీఆర్ ప్రభుత్వం లో గిరిజన బిడ్డ సత్యవతి రాథోడ్ ను మంత్రి చేశారు.కాంగ్రెస్ ఒక్క గిరిజన బిడ్డను మంత్రి చేయలేదు.బీజేపీ ఒక్క మెడికల్ కాలేజీ అయిన. ఇచ్చిందా.ప్రజలు సద్దితిన్న రేవు తలవాలి....కరీంనగర్ ఎంపీగా వినోదన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి.

# బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు గోషా మాల్

## ఎమ్మెల్యే రాజాసింగ్ రోడ్ షో



పటాన్చెరు (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

ఈరోజు జిన్నారం మండలం సో లక్ పల్లి నుండి జిన్నారం గడ్డపోతారం వరకు రోడ్ షో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని దేశ అభివృద్ధికి తోడ్పడాలని హిందుత్వాన్ని కాపాడాలని ఆయన అన్నారు కాంగ్రెస్ బి ఆర్ ఎస్ అభ్యర్థులపై మండిపడ్డారు ఒకరేమో పార్టీలు మారుతూ రాజకీయం చేస్తున్నారని మరొకరేమో ప్రజలను అడ్డంగా దోచుకున్న నాయకులని వారికి ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని పువ్వు గుర్తుకు ఓటు వేసి రఘునందన్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని రాజాసింగ్ కోరడం జరిగింది భారీ జన సమీకరణ మధ్య రోడ్ షో నిర్వహించడం జరిగిందిస్థానిక నాయకులు సీనియర్ నాయకులు నర్సింగరావు జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి జిన్నారం మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి దోమడుగు రమేష్ పల్నాటి శ్రీనివాస్ దాదిగూడెం వెంకటేష్ రాజు శంకర్ కమ్మర్ కృష్ణ సతీష్ పూడూరి సుధాకర్ మధుసూదన్ రెడ్డి ఎల్లేష్ సీతా రాజ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# బషీరాబాద్ మండలంలో పదవ తరగతి లో ఉత్తీర్ణత శాతం 35.97%





జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 01

విద్యాశాఖ అంచనా తారుమారుప్రత్యేక తరగతులు నిర్వహించిన ఫలితం మాత్రం అంతంతేమంగళవారం నాడు వెలువడిన తెలంగాణ పదవ తరగతి ఫలితాల్లో భాషీరాబాద్ మండలంలో ఉన్న 13 ఉన్నత పాఠశాలలో ఏ ఒక పాఠశాలలో కూడా 100% ఉత్తీర్ణత సాధించాలేరు.ఈ విషయంపై మండలంలో,గ్రామాలలో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండలం మొత్తం 506 మంది విద్యార్థి, విద్యార్థినులు ఉన్నారు.అందులో బాలురు 63, బాలికలు 119 మొత్తం కలిపి 182 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బషీరాబాద్ మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి గుడెపు విష్ణువర్ధన్ 8.5 జీపీఏ సాధించి మండల టాపర్ గా నిలిచాడు అలాగే గొట్టిగా ఖుర్దు స్కూల్ నుండి బి వైష్ణవి మండల 2 వ టాపర్ గా నిలిచింది

పోయిన సంవత్సరం కన్నా తక్కువ ఉత్తీర్ణత సాధించారు

ఇదే విషయమై పల్లు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులను అడుగగా సబ్జెక్టు ఉపాద్యాయులు లేనందున విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేరు అని తెలిపారు.

# గోమాసే శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా ప్రచారం

## - కందుల సంధ్యారాణి





జనవాహిని ప్రతినిధి మల్లేష్- పెద్దపల్లి పార్లమెంట్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా పారిశ్రామిక ప్రాంతంలోని వాకర్స్,మరియు రామగుండము మున్సిపాలిటీ కార్మికులను ,వార్తక వ్యాపారాస్తులని కలిసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచి భారతీయ జనతాపార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గోమాసే శ్రీనివాస్ కి ఓటుని వేసి గెలిపించాలని బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపెల్లీ సతీష్ కుమార్ సీనియర్ నాయకులు జుల్లా విజయ్,దాబ్బేటా కమలాకర్,గోసిక రమేష్ ,శక్తి కేంద్రం ఇంచార్జ్ ఈదునూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# హామీల పేరు తో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**- హామీల పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్ ను ఓడించాలి**

**- మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి**

**- కాంగ్రెస్ ను తరిమి కొట్టాలి సబితా ఇంద్రారెడ్డి**

**- కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం పోరాడాలి మెతుకు ఆనంద్**



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మే 02కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 5 నెలలు కావస్తున్నా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదని సబితా ఇంద్రారెడ్డి, ఆనంద్ అన్నారు అలాగే ఈసారి పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.రోహిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేతలు ఉత్త మాటలతో కాలం గడుపుతున్నారని ప్రజాలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు.లక్ష్మి నారాయణ పూర్ ప్రజా ఆశీర్వాద సభలో రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఒకసారి మోసపోతే అయ్యో పాపం అంటారు

రెండోసారి మోసపోతే ముర్కులు అంటారు కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తనకు మద్దతుగా ప్రజలు నిలబడాలని కోరారు.విశ్వేశ్వర్ రెడ్డి,రంజిత్ రెడ్డి లు ఇద్దరు కూడా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులుగా గెలిచిన వారు చేసింది ఏమి లేదని అన్నారు.కాసాని జ్ఞానేశ్వర్ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి పేదలకోసం 30 సంవత్సరాలుగా సేవలో కొనసాగుతున్నారని అన్నారు. ఇలాంటి వ్యక్తిని మనమంతా కలిసి గెలిపించాలని కేసీఆర్ కు అండగా నిలబడాలని కోరారు. ప్రాణమునంతవరకు తాండూర్ ప్రజలకు అందుబాటులో ఉంటానని తన కార్యకర్తల జోలికి వస్తే ఉరుకునేది లేదని, అలాగే ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ చేయకపోతే కాంగ్రెస్ నేతలు రాజీనామా సిద్ధమా అని సవాలు విసిరారు.


# కాంగ్రెస్ వైపు మాదిగలు



జనవాహిని న్యూస్ (ప్రతినిధి)

మే 03 మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర మాదిగల సంఘం రాష్ట్ర ఉత్తర తెలంగాణ అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ఉన్నటువంటి మాదిగలను మాదిగ జాతి ఉప కులాలను మభ్యపె ట్టి వారికి ఉన్న కొద్దిపాటి పొలాన్ని కూడా డంపింగ్ యార్డ్ అంటూ రైతు వేదికలు అంటూ స్మశానవాటికలంటూ ప్రకృతి వనాలు ఇలాంటివన్నీ మా జాతుల నుండి తీసుకున టువంటి భూమిలో వేయడం ఇదేమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వివిధ రకాలైన కేసులు చేయడం భయభ్రాంతులకు గురి చేస్తూ మాకు అన్యాయం చేసిన టిఆర్ఎస్ పార్టీ ఈరోజు ఎక్కడుందో అని ఆలోచించాలి టిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలను మోసం చేస్తూ కులవివక్షణం చేస్తూ అన్ని కులాల వారికి కులవృత్తి పనులు పరికరాలను అప్పజెప్తూ మాదిగలకు మాత్రం మొండి చేయి చూపించింది ఏదో ఆశామాషీగా దళిత బంధువు అని తీసుకువచ్చి అది కూడా ప్రభుత్వమే దళారుల పాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి కావున మాదిగ జాతి బిడ్డలందరూ అమ్మలు అక్కలు అందరం కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ మా ఓటును చెయ్యి గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి అయిన చెల్లా వంశీధర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని సభాముఖంగా తెలియజేశారు.


# అనాధ ఆశ్రమంలో అనన్య రెడ్డి



జనవాహిణి న్యూస్ ప్రతినిధి మే 03

మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఏనుగొండ లో గల అనాధ పిల్లల ఆశ్రమానికి చేరుకున్న యూపీఎస్సీ లో మూడవ ర్యాంకు సాధించిన అనన్య రెడ్డి పిల్లల భవిష్యత్తు వారి కార్యాచరణను ప్రతి ఒక్కరు విద్యాపరంగా ఎదగాలని దానికి ఎప్పుడు నా సహకారం ఉంటుందని ప్రతి ఒక్కరు బాధపడకుండా ఎలా ముందుకు వెళ్లాలి అనే ఉద్దేశంతో కష్టపడి చదివి దేశానికి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ మన భారత రాజ్యాంగం ప్రకారం పురుషులతో సమానంగా మహిళలు కూడా చాలా రకాలుగా ముందుకు సాగాలని యువతకు ఆదర్శం కావాలి అని స్థానిక మహబూబ్నగర్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజన్ వివిధ సంఘసంస్కర్తలు పెద్దలు పాల్గొనడం జరిగింది. అంతేగాక అనాధ పిల్లలను ఉద్దేశించి వారితో సమానంగా కూర్చుని భోజనం చేసిన అనన్య రెడ్డి.

## రక్తదాతకు అభినందనలు



విశాఖపట్నం మే 3 (ఆంధ్రరేఖ ప్రతినిధి) అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతవరం మండలంకి చెందిన 10 సంవత్సరాల అఖిల్ తేజ తలసేమియా వ్యాధితో విశాఖపట్నం జిల్లా కింగ్ జార్జ్ హాస్పిటల్ లో జాయిన్ అవ్వగా ఎంతో అరుదుగా లభించే ఎబి-నెగిటివ్ లైవ్ డోనర్ కావాలి అని తాసుబెల్లి పౌండేషన్ లో పోస్ట్ చేయగా రక్తదాత శ్యాం వేంటనే స్పందించి తమ అమూల్యమైన రక్తాన్ని డోనేషన్ చేశారు.రక్తదాత శ్యాం రక్తదానం చేయడం ఇది 18వ సారి రక్తదాత శ్యాం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాము. రక్తదాత సుఖీభవ

## ఈ నెల 10 నుంచి పంట కాలువల నీటి నిలుపుదల

**- చీఫ్ ఇంజనీర్ ఆర్ సతీష్ కుమార్**




నర్సాపురం మే 3 ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టం పరిధిలో గల పంట కాలువలకు రబీ 2023- 24 పంటలకు గాను నీటి సరఫరా నిరంతరాయంముగా జరుగుచున్నది.మూడు ప్రధాన కాలువలు అనగా గోదావరి తూర్పు మధ్య ను మరియు పశ్చిమ డెల్టా ప్రధాన కాలువల పరిధిలో గల వరిపంట మరియు త్రాగునీటి అవసరములు చివరి స్థాయికి చేరినందువలన పంట కాలువల నీటి విడుదల ఈ నెల 10 తేదీ సాయంత్రం 6 గంటల నుంచి నిలుపుదల చేయుటకు నిర్ణయించడం అయినదని ధవళేశ్వరం గోదావరి డెల్టా సిస్టం చీఫ్ ఇంజనీర్ ఆర్ సతీష్ కుమార్ తెలిపారు

## జీరో బడ్జెట్ పాలిటిక్స్ ఆశయం




తాడేపల్లిగూడెం మే 03జీరో బడ్జెట్ పాలిటిక్స్ రావాలనేది తో పార్టీ అధినేత వివి లక్ష్మీ నారా యణ ఆశయమని జై భారత్ నేషనల్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభ్యర్థి పల్లావఝు ల రామకృష్ణ శర్మ అన్నారు.శుక్రవారం తాడేపల్లిగూడెం తన నివాసంలో విలేకరుల సమావేశ నిర్వహించారు. కరపత్రాలని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తాడేపల్లిగూడెం అనేక ప్రభుత్వాలు ఎమ్మెల్యేలు మారారన్నారు.అయితే గత 15 నుంచి 20 ఏళ్ల మధ్య చూస్తే తాడేపల్లిగూడెం అభివృద్ధిలో ఏ విధమైన మార్పు లేదన్నారు. నియోజకవర్గంలో రోడ్లు నీరు సెంట్రల్ లైటింగ్ వంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయన్నారు. ప్రజలకు మంచి పాలన అందించాలని ఉద్దేశంతో పార్టీ స్థాపించినట్లు తెలిపారు.ప్రజలు ప్రతి సంవత్సరం గుర్తించి వాటి పరిష్కారానికి పనిచేసే వారికి ఓటేసి గెలిపించార న్నారు.రానున్న ఎన్నికల్లో టార్చ్ లైట్ గుర్తుపై ఓటు వేసి జై భారత్ నేషనల్ పార్టీని గెలిపించి తాడేపల్లిగూడెం అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జై భారత్ నేషనల్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభ్యర్థి పల్లావఝుల రామకృష్ణ శర్మ తెలిపారు. రాజకీయాల్లోకి యువత రావాలన్నారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే మూడేళ్లలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తామని బాండ్ రాసిస్తామని పేర్కొన్నారు.

# టిడిపి కి షాక్



- వైసీపీలోకి మారిశెట్టి సుబ్బారావు 200 మందితో చేరిక
- సుబ్బారావుకు కండువా వేసి పార్టీలోకి
- ఆహ్వానిస్తున్న డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే అభ్యర్థి
- కొట్టు సత్యనారాయణ. చిత్రంలో అప్పడ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు, మాజీ ఎమ్మెల్యే ఈ నాని.
- హాజరైన జన సందోహం



తాడేపల్లిగూడెం మే 3పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు మారిశెట్టి సుబ్బారావు మాజీ ఎమ్మెల్యే ఈలి నాని ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ అప్పడ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడుల సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.తెలుగుదేశం పార్టీకి చెందిన ఈయన ఆ పార్టీని వీడి వైసీపీలో చేరారు.దీంతో కూటమి భాగస్వామ్య పార్టీలలో ఒకటైన తెలుగుదేశానికి గట్టి దెబ్బ తగిలినట్లు అయింది.గత నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్న మారిశెట్టి సుబ్బారావు రెండుసార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా ఒకసారి మున్సిపల్ వైస్ చైర్మన్ గా పదవులు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే ఈలి నానికి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందారు.ఇటీవల సీఎం జగన్ సమక్షంలో ఈలి నాని వైసీపీలో చేరడంతో సుబ్బారావు కూడా అదే బాట పట్టారు స్థానిక రామారావు పేట లో ఆయన నివాసం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 200 మందితో మారిశెట్టి సుబ్బారావు వైసీపీలో చేరారు.పట్టణం లోని 27,29,35 వార్డులకు చెందిన వందలాది మంది మహిళలు సుబ్బారావు తో పాటు వైసీపీలో చేరారు. బీసీ నాయకులు మల్లుల విజయకుమార్ పిల్లా నరసింహారావు నీలగిరి వరలక్ష్మి కొల్లి సన్యాసిరావు నమ్మి సత్తిబాబు రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ గుత్తుల సత్తిబాబు తదితరులు సుబ్బారావు తో పాటు పార్టీలో చేరిన ముఖ్యమైన వారిలో ఉన్నారు. వీరందరికీ వైసీపీ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం నుంచి కొనసాగుతున్న మారిశెట్టి సుబ్బారావు ఏ పార్టీలో ఉన్నప్పటికీ తనకు మంచి మిత్రుడు గానే ఉన్నారన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైఎస్ఆర్సీపీలో చేరడం సంతోషకరమన్నారు. పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు.మాజీ ఎమ్మెల్యే ఈలి నాని మాట్లాడుతూ తనతో పాటు మారిశెట్టి సుబ్బారావు వైఎస్ఆర్ సీపీ లోకి రావడం చాలా సంతోషమన్నారు.ఈనెల ఐదో తేదీ ఆదివారం కిలాడి ప్రసాద్ కూడా భారీ ఊరేగింపుగా వచ్చి వైఎస్సార్సీపీలో చేరతారని ప్రకటించారు.కొట్టు సత్యనారాయణ విజయానికి పాటుపడతారన్నారు. ఈ సందర్భంగా మారిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ జగన్ ద్వారా భవిష్యత్తు తరాలకు రాష్ట్రానికి మంచి జరుగుతుందనే ఆలోచనతో వైసీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు.తాడేపల్లిగూడెం అభివృద్ధికి చక్కటి ప్రణాళిక ఆలోచన ఉన్న నాయకుడు కొట్టు సత్యనారాయణ అని పేర్కొన్నారు. కూటమి నాయకులు ఏవేవో కబుర్లు చెబుతున్నారని అవన్నీ ఒక్కొక్కటిగా త్వరలోనే బండారం బయట ఎడతామన్నారు.పట్టణానికి సెకండ్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్దని తీర్మానం చేసిన కౌన్సిల్లో తాను ఒక సభ్యుడిని అని గుర్తు చేశారు. కూటమి నాయకులు చెప్పే మాటల్లో ఎలాంటి వాస్తవాలు లేవని కొట్టి పారేశారు.త్వరలోనే ఒక్కో నిజాన్ని బయటపెడతామన్నారు. పార్టీలో చేరిన మహిళ నాయకురాలు నీలగిరి వరలక్ష్మి మాట్లాడుతూ అమ్మ ఒడి, గోరుముద్ద, విద్యా దీవెన, ఆసరా వంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితురాలినై తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానన్నారు. వాలంటీరు, సచివాలయం వ్యవస్థలతో ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 29వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జిలు మానికొండ వెంకటేశ్వరరావు, తాళ్ల ప్రసాద్, ఇంకా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని అభివృద్ధి వాగ్దానాలే ఊసే ఎత్తని సీఎం వైఎస్ జగన్




నర్సాపురం మే 3
గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఊసే లేకుండానే ఉపన్యాసం కొనసాగించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నర్సాపురం వస్తున్నారు అని అందరూ కొంత ఉత్సాహాన్ని ప్రదర్శించారు.కానీ ఆయన ప్రసంగం కేవలం ఓటర్లను ఆకర్షించే దిశగానే కొనసాగింది అని చెప్పొచ్చు. వాస్తావానికి జగన్ నర్సాపురంలో జరిగే సభకు ఉదయం 10గంటలకు వస్తారాని ఆయన అభిమానులు కార్యకర్తలు జగన్ ను చూడాటానికి సభా స్థలికి చేరుకున్నారు.అయితే ఆయన రాక ఆలస్యం కావడంతో మధ్యహ్నాం 12.15 నిమిషాలకు వేదిక మీదకు వచ్చి కేవలం 15 నిమిషాలలోనే ప్రసంగాన్ని ముగించారు. అన్ని చోట్లా పార్లమెంట్ స్థానాలను జిల్లా కేంద్రాలుగా ప్రకటించిన వైనం తెలిసిందే కానీ నర్సాపురం జిల్లా కేంద్రాన్ని భీమవరం మళ్లించడం తో నర్సాపురం నియోజకవర్గం ప్రజలు కొంత నిరాశతో నే వున్నారు అనడానికి ఏమాత్రం సందేహం లేదు. జగన్ వస్తున్నారు ఎన్నికల సందర్భంగా నర్సాపురం పట్టణ అభివృద్ధికి ఏదొక ప్రణాళిక వ్యూహాన్ని రచించి వుంటారు అని అందరు జగన్ రాక కోసం ఉత్కంఠ నెలకొంది. కానీ వచ్చారు.వెళ్లారు అన్నట్టుగా కనీసం బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్ ముఖ్యంగా వశిష్ఠ వారధి కోసం కూడా ప్రస్థావనకు రాకపోవడంతో పట్టణ ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవ్వడం కనిపించింది.కనీసం ఎన్నికల లోగడే కాలనీ ఇళ్ళు ప్రారంభిస్తారు.ఈ క్రమంలో నే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, వశిష్ఠ గోదావరి ఏటీగట్టు పటిష్ఠం పనులు త్వరితగతిన పూర్తిచేస్తారు అని అందరూ ఎదురు చూశారు.అందరికి కళ్లేదురుగా కనిపించేది నర్సాపురం బస్ స్టాండ్ రుస్తుంబాదా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మత్యపురి భీమవరం రహదారి కలుపుతూ రైల్వే స్టేషన్ రోడ్డు బైపాస్ రోడ్డు మరియు సుందరంగా కాటన్ పార్క్ వద్ద వంతెన మాత్రమే కనిపిస్తోంది. పట్టణంలో ప్రధాన వీధులు ఈ 5 సంవత్సరాల్లో కూడా వేయకపోవడం చాలా శోచనీయం పట్టణం లో మెడికల్ కాలేజీ వచ్చింది అని చెప్పుకునేలోపే పరాయి నియోజకవర్గంలోకి సేంక్షన్ అయ్యినట్టు దర్శనం అయింది.ఇక ఆక్వా కాలేజీ కి వస్తే ఇదిగో అదిగో అనే పరిస్థితి.నర్సాపురం మండలం మొగల్తూరు మండలం లోని యువతీ యువకుల ఉపాధి అవకాశాలు కోసం ఇప్పటికైనా పరిశ్రమలు నెలకొల్పేగలిగితే జిల్లా కేంద్రం కాకపోయినా ఎంతో కొంత నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కి దోహదపడుతుంది అని సీఎం జగన్ ఎన్నికల ప్రచార సభకు హాజరు అయిన ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# న్యాయస్థానమంటే ఈ ప్రభుత్వానికి భయమే లేదు

- రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేసింది ఇక సామాన్యుడు పరిస్థితి ఏమిటి
- ఎమ్మెల్యే అంజిబాబు ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామకృష్ణం రాజు





భీమవరం మే 3 జగన్ ను తరిమి కొట్టకపోతే భవిష్యత్ నాశనమేనని న్యాయ స్థానమంటే ఈ ప్రభుత్వానికి భయమే లేదని మాజీ ఎమ్మెల్యే, భీమవరం ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు.స్థానిక అల్లూరి సీతారామరాజు కళ్యాణ మండపంలో జరిగిన న్యాయవాదుల ఆత్మీయ సమావేశంలో అంజిబాబు పాల్గొని మాట్లాడారు.ఈ ప్రభుత్వం రాష్ట్రాన్నే తాకట్టు పెట్టేసిందని,ఇక సామాన్యుడు పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు.చట్ట విలువలు తెలిసివాళ్ళు న్యాయవాదులని కూటమి ప్రభుత్వం రాగానే న్యాయవాదులకు న్యాయం చేస్తామని ల్యాండ్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేస్తామని వైసీపీ ప్రభుత్వాన్ని తరిమి కొట్టకపోతే సిస్టం మారిపోతుందని వలసలు వెళ్ళిపోవడమేనని అన్నారు.జగన్ న్యాయవ్యవస్థలను నిర్వర్యం చేస్తున్నారని అటువంటి జగన్ ను తరిమి కొట్టకపోతే భవిష్యత్ నాశనమేనని అన్నారు.రాష్ట్రానికి న్యాయం చేయడానికి న్యాయవాదులు మీ తరుపున మీరే వదించుకోవాల్సిన పరిస్థితి నెలకొంద న్నారు.ఈ ప్రభుత్వం న్యాయస్థానాన్నే పట్టించుకోవడం లేదని మరోసారి జగన్ వస్తే న్యాయ దేవతనే తీసేవేసి జగన్ ఫోటోనే పెట్టే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉన్మాదితో పోరాడా అరెస్ట్ కూడా చేశారు.ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామ ఉన్మాదితో పోరాడనని నాపై రాజద్రోహ కేసు కూడా పెట్టించి అరెస్ట్ కూడా చేశారని ఎంపి, ఉండి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయం జరిగిందని, న్యాయమన్నా చట్టమన్నా జగన్ కు గౌరవం లేదని రాజ్యాంగం అంటే చెత్త పుస్తకంగా భావించే వ్యక్తి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాడని అన్నారు.చెప్పాడంటే చేయడని న్యాయవాదులను కూడా అన్యాయం చేసిన ఘనుడు జగన్ అని న్యాయవాదులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని అన్నారు. నరసాపురం పార్లమెంట్ ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ సైకో జగన్ ను తరిమికొట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘువరన్ ఉండి ఎమ్మెల్యే టీడీపి పట్టణ అధ్యక్షుడు మంతెన రామరాజు జానసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు చెన్నమల చంద్రశేఖర్ జనసేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఉండపల్లి రమేష్ నాయుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి రమణ, సీనియర్ న్యాయవాధులు పి సునీల్, అద్దంకి రాజేష్ ఆరేటి ప్రకాష్ యేలేటి న్యూటన్ సుంకర చంద్, మేకా శివ గాలి భాస్కర్ వీరవల్లి శ్రీనివాస్ వేంద్ర శ్రీనివాస్ కెవి రమేష్ నీలతి రమేష్ కామాన రామకృష్ణ అడబాల శ్రీనివాస్ కల్పన మల్లిక దాసరి మురళీ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

### అలా చేస్తే తెలంగాణ అగ్ని గుండమే అవుతుంది

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలను కుదించి 15 జిల్లాలుగా పునర్విభజన చేస్తే రాష్ట్రం అగ్నిగుండం మారుతుందని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం కేసీఆర్ పాలనలో 10 జిల్లాలుగా ఉన్న రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా పునర్విభజనచేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని 15 జిల్లాలను కుదించే అవకాశం ఉందన్నారు. కొత్త జిల్లాల కేంద్రంగా పాలన సవ్యంగా సాగుతున్నదని, మళ్లీ జిల్లాల సంఖ్యను కుదిస్తే కొత్త సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. నాలుగు జిల్లాలుగా ఉన్న ఉమ్మడి పాలమూరును రెండు జిల్లాలుగా మార్చే అవకాశం ఉందన్నారు. ఇదే జరిగితే జోగులాంబ గద్వాలను మహబూబ్ నగర్ జిల్లాలో వనపర్తిని నాగర్ కర్నూలు జిల్లాలో కలిపి అవకాశం ఉందన్నారు. జిల్లాల మార్పుకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తామన్నారు.

**ప్రాంతేతరుడైన మల్లు రవిని ఓడించాలి**

ప్రాంతేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని ఓడించాలని ప్రజలను కోరారు. రెండుసార్లు ఎంపీగా గెలిచినా ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఆయన సోదరుడు ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఎలాగైనా గెలిపించుకోవాలని ఎన్నికల్లో డబ్బులు విచ్చలవిడిగా పంచే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. మల్లురవిని గెలిపిస్తే ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు నోట్ల కట్టలు తీసుకుపోయే వ్యక్తిగా మిగులుతాడు తప్పా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడని తెలిపారు. ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన తాను, గురుకులాల కార్యదర్శిగా పేద బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం కృషిచేసి, వేలాది మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దానన్నారు. స్థానికుడైన తనకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మత విభేదాలు సృష్టించే బిజెపిని ఓడిద్దాంబీజేపీ మతాల మధ్య విద్వేషాలు రగిలిస్తుందన్నారు. ఇంటింటికి అయోధ్య రామాలయం అక్షింతలు పంపుతూ హిందూ ధర్మాన్ని తామే రక్షిస్తున్నామనట్లు ప్రకటనలు చేస్తున్నారన్నారని విమర్శించారు. అయోధ్య రామ మందిరం కంటే ముందే దేశంలో కోట్లాది రామ మందిరాలు ఉన్నాయని అన్నారు. కేంద్రంలో 400 ఎంపీ స్థానాలతో అధికారంలోకి వస్తే, రాజ్యాంగాన్ని రద్దుచేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్లను తొలగిస్తుందని హెచ్చరించారు. కర్ణాటక సిట్టింగ్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అనేక మంది అమ్మాయిలను వేధించి, అత్యాచారాలకు పాల్పడిన రేపిస్టుకు ఎన్నికల్లో మద్దతు ఇచ్చి, సాక్షాత్తు నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు.

**రైతులకు మద్దతుగా పోస్ట్ కార్డు ఉద్యమం**

కాంగ్రెస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. డిసెంబర్ 9న రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తానన్నా హామీ నెరవేరలేదన్నారు. రైతుబంధు, రైతు కూలీలకు రూపాయలు 12,000 హామీ అటకెక్కిందన్నారు. వరికి రూ.500 బోనస్ ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల తరుపున పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం జారీచేసిన జీవో.నెం.46 ను సవరించాలని అన్నారు.

### అలా చేస్తే తెలంగాణ అగ్ని గుండమే అవుతుంది



నాగర్‌కర్నూల్ : రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలను కుదించి 15 జిల్లాలుగా పునర్విభజన చేస్తే రాష్ట్రం అగ్నిగుండం మారుతుందని నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిపాలన సౌలభ్యం కోసం కేసీఆర్ పాలనలో 10 జిల్లాలుగా ఉన్న రాష్ట్రాన్ని 33 జిల్లాలుగా పునర్విభజనచేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని 15 జిల్లాలను కుదించే అవకాశం ఉందన్నారు. కొత్త జిల్లాల కేంద్రంగా పాలన సవ్యంగా సాగుతున్నదని, మళ్లీ జిల్లాల సంఖ్యను కుదిస్తే కొత్త సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. నాలుగు జిల్లాలుగా ఉన్న ఉమ్మడి పాలమూరును రెండు జిల్లాలుగా మార్చే అవకాశం ఉందన్నారు.

ఇదే జరిగితే జోగులాంబ గద్వాలను మహబూబ్ నగర్ జిల్లాలో వనపర్తిని నాగర్ కర్నూలు జిల్లాలో కలిపి అవకాశం ఉందన్నారు. జిల్లాల మార్పుకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తామన్నారు. ప్రాంతేతరుడైన మల్లు రవిని ఓడించాలిప్రాంతేతరుడైన కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని ఓడించాలని ప్రజలను కోరారు. రెండుసార్లు ఎంపీగా గెలిచినా ఈ ప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఆయన సోదరుడు ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఎలాగైనా గెలిపించుకోవాలని ఎన్నికల్లో డబ్బులు విచ్చలవిడిగా పంచే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు.

మల్లురవిని గెలిపిస్తే ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు నోట్ల కట్టలు తీసుకుపోయే వ్యక్తిగా మిగులుతాడు తప్పా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడని తెలిపారు. ఈ ప్రాంతంలోనే పుట్టి పెరిగిన తాను, గురుకులాల కార్యదర్శిగా పేద బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం కృషిచేసి, వేలాది మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దానన్నారు. స్థానికుడైన తనకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# సీఎం రేవంత్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ హరీష్ రావు



సిద్దిపేట, మే 3: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న (గురువారం) సిద్దిపేటలో చేసిన వ్యాఖ్యలు అసంబద్ద మైనవని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డికి దేవుడు శాపాలు పెట్టారని.. ఆయన ఎప్పుడూ నిజాలు మాట్లాడరంటూ వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేట అభివృద్ధిని సీఎం కండ్లు ఉండి చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. సిద్దిపేట అభివృద్ధిలో ఎన్నో జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించిందని తెలిపారు. సిద్దిపేట పేరు లేకుండా అవార్డులు రాలేదని.. సిద్దిపేటకు తాము ఎం చేయలేదో రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. సిద్దిపేటకు మెడికల్ కళాశాల, పోలీస్ కమిషనర్ కార్యాలయం, ఐటీ హబ్, రైతు బజార్ ఎన్నో తెచ్చామని.. అన్నింటికి మించి తెలంగాణ తెచ్చామని చెప్పుకొచ్చారు. ఆ సవాల్‌ను స్వీకరిస్తున్నా.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యారంటే సిద్దిపేట పుణ్యమే అని.. తెలంగాణ లేకుంటే రేవంత్ రెడ్డి చంద్రబాబు మోచేతి నీళ్ల త్రాగేవారని విమర్శించారు. నిన్నటి వరకు మెదక్ అభివృద్ధి జరిగిందని మాట్లాడింది నిజమా?... నేడు సిద్దిపేట అభివృద్ధి జరగలేదు అనేది నిజమా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఆగస్టు 15న సిద్దిపేటకు వస్తా అనే సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. విలువలతో కూడిన రాజకీయం తనకు అలవాటన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా ఆమోదించుకుని సీఎంకు శాలువా కప్పుతానని సవాల్ చేశారు. వ్యక్తిగా తన కంటే కోట్లాది ప్రజలకు న్యాయం జరగడమే తాను కోరుకునేదని తెలిపారు.

**రేవంత్ రాజీనామాకు సిద్ధమా?**

'రేవంత్ రెడ్డి బాండ్ పెపర్ బౌన్స్ అయింది. రేవంత్ రెడ్డి రాజీనామాకు సిద్ధమా?.. లేకుంటే కొడంగల్ చౌరస్తాలో ముక్కు నేలకు రాస్తావా?. వంద రోజులులో గ్యారంటీలు అమలు చేస్తే నేను స్పీకర్ పార్మాట్‌లో రాజీనామా చేస్తా . ఒకరేమో దేవుణ్ణి చూపించి ఓట్లు అడుగుతారు. మరొకరేమో దేవుని మీద ఓట్లు పెట్టి ఓట్లు అడుగుతారు. మీ పిచ్చి ప్రయత్నం వల్ల రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కుదేల్ అయింది . కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూమి కొనేవారు లేకుండా పోయారు . రాష్ట్రం దివాలా తీసిందని లేని అప్పులు చూపెడుతున్నారు. నేడు రాష్ట్ర ఆదాయం పడిపోయింది. ఉద్యోగాలు రాకుండా పోయింది. రియల్ ఎస్టేట్ పడిపోయింది. గత ప్రభుత్వాన్ని బాద్నా చేయాలని సెల్ఫ్ గోల్ చేసుకున్నాడు రేవంత్ రెడ్డి . సిద్దిపేట అభివృద్ధి ప్రజల ముందు కనబడుతుంది. సిగ్గు లేకుండా మాట్లాడకు రేవంత్ రెడ్డి. కేసీఆర్ హయాంలో 24 గంటల కరెంటు ఉంది. కేసీఆర్ బస్‌యాత్ర సుపర్ హిట్ కావడంతో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నయా నాటకాలు ఆడుతున్నారు" అంటూ విరుచుకుపడ్డారు.

# కాపులకు జగన్ సీట్లు ఇవ్వడానికి కారణం అదే

**పెమ్మసాని చంద్రశేఖర్ విసుర్లు**




గుంటూరు జిల్లా: మరో వారంలో ఆంధ్రప్రదేశ్ లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగియనుంది. ప్రజలను ఆకట్టుకునే పనిలో నేతలు బిజీగా ఉన్నారు. గుంటూరు లోక్ సభ తెలుగుదేశం అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. తన పార్లమెంట్ పరిధిలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ అంటే తనకు అభిమానం అని, ఆయన మాదిరిగా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. 'పవన్ కళ్యాణ్ భావజాలం నాకు బాగా నచ్చింది. పవన్ కల్యాణ్ అంటే నాకు బాగా ఇష్టం. ప్రజల కోసం పవన్ కల్యాణ్ వచ్చారు. నేను కూడా ప్రజల కోసమే వచ్చాను. నీతి, నిజాయతి ఉన్నవారికి ఆవేశం ఉంటుంది. అందుకే మేం కలిశాం. ఎవరైనా కష్టంలో ఉంటే సాయం చేయటానికి ముందుకు వస్తారు. అన్ని కులాల వారితో కలిసి పని చేయటం వల్లే ఈ స్థాయికి వచ్చాను. ఎప్పుడో జరిగిన వర్గ వైషమ్యాలతో కృష్ణా, గుంటూరు జిల్లాలో ప్రజలు విడిపోయారు. వంగవీటి రంగా కుమారుడు రాధా ఇప్పుడు మంచి ఆశయంతో ఉన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. అందరం కలిసి ఉందాం అని' పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. మంత్రి విడదల రజిని చేసిందేమీ లేదు. అవినీతి చేసి సంపాదించిన డబ్బుతో గెలవాలని చూస్తున్నారు. ఓటమి భయంతో జగన్ కాపులకు సీట్లు కేటాయించారు. జగన్ వద్ద ఉండాలంటే ఆత్మాభిమానం చంపుకుని పనిచేయాలి. కులం కాకుండా గుణం చూసి ఓట్లు వేయాలి అని' ప్రజలను పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు.

# ఇంటి పేరు మార్చుకునేందుకు సిద్ధంగా ఉండు..

**- ముద్రగడకు వర్మ కౌంటర్**




కాకినాడ: సవాళ్లు ప్రతి సవాళ్లతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు హీటెక్కాయి. పిఠాపురం నియోజకవర్గంలో నేతల మధ్య డైలాగ్ వార్ తీవ్రస్థాయికి చేరింది. వైసీపీ అభ్యర్థి వంగా గీతకు.. కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. వైసీపీలో చేరిన తర్వాత నోటికొచ్చి మాట్లాడుతూ.. ఆఖరికి జనసేన అధినేత, పిఠాపురం అభ్యర్థి పవన్ కల్యాణ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేయడంతో.. ఆయన కూతురు క్రాంతి రంగంలోకి దిగారు. అలా మాట్లాడటం సరికాదని సూచించారు. ఆ వెంటనే పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ లైన్‌లోకి వచ్చారు. ముద్రగడ పద్మనాభంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

ఏం జరిగిందంటే..?

పిఠాపురం నుంచి పవన్ కల్యాణ్ గెలవడని ముద్రగడ పద్మనాభం ఛాలెంజ్ చేశారు. ఒకవేళ పవన్ కల్యాణ్ గెలిస్తే తన పేరు మార్చుకుంటానని ప్రకటించారు. ముద్రగడ పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటానని వివరించారు. ఆ అంశంపై వర్మ స్పందిస్తూ.. ఎన్నికల వరకు ఎందుకు ఇప్పుడే సిద్ధంగా ఉండు అని ప్రతి సవాల్ విసిరారు. 'పిఠాపురంలో పవన్ కల్యాణ్ భారీ మెజార్టీతో గెలవడం పక్కా. ముద్రగడ చెబితే పట్టుమని వంద ఓట్లు కూడా పడవు. పవన్ కల్యాణ్‌ను ఓడిస్తామని పగటి కలలు కంటున్నారు. వైసీపీలో ఎదుర్కొన్న అవమానాలను ముద్రగడ మరచిపోయినట్టున్నారు. పిఠాపురంలో పవన్ గెలవడం ఖాయం.. ఇంటి పేరు మార్చుకోవడానికి ముద్రగడ సిద్ధంగా ఉండాలి. ముద్రగడ కూతురే ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించింది. జగన్ మెప్పు కోసం పవన్‌ను తిట్టి ఎంతకాలం పబ్బం గడుపుతారు అని' వర్మ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

# మే 20 తర్వాతే 10,12వ తరగతి పరీక్షా ఫలితాలు



న్యూఢిల్లీ : 10, 12వ తరగతి పరీక్షల ఫలితాలు మే 20 తర్వాత వెలువడతాయని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) శుక్రవారం ప్రకటించింది. సిబిఎస్ఇ బోర్డు ఫలితాలు మే 20 తర్వాత ప్రకటించే అవకాశం ఉందని అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది. నేడు ఫలితాలు విడుదల కానున్నాయంటూ పలు వార్తలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. దీంతో ఈ ఫేక్ న్యూస్‌ను ఖండిస్తూ.. సిబిఎస్ఇ బోర్డు ఈ ప్రకటన విడుదల చేసింది.

ఈ ఏడాది సిబిఎస్ఇ పదో తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13వరకు, 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 12 తేదీ వరకు నిర్వహించగా, దేశవ్యాప్తంగా సుమారు 39లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

# భయపడొద్దు, పారిపోవద్దు.. రాహుల్ నామినేషన్‌పై మోదీ



దుర్గాపూర్: రాయబరేలి నుంచి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ) అభ్యర్థిత్వం ఖరారు కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. అమేథీలో పోటీకి బయపడే ఆయన రాయబరేలి వైపు పరిగెత్తుతున్నారని వ్యాఖ్యానించారు." ఎన్నికల్లో పాటీ చేయడానికి ఆ పార్టీ (కాంగ్రెస్) ప్రముఖ నేతలు భయపడుతున్నారని, ఆమె (సోనియాగాంధీ) పోటీకి దూరంగా వెళ్తున్నారని పార్లమెంటులో అప్పుడే చెప్పాను. ఆమె రాజస్థాన్ వెళ్లి అక్కడ నుంచి రాజ్యసభకు వచ్చారు. షెహజాదా (రాహుల్) వయనాడ్ సీటు కోల్పోనున్నారని, వయనాడ్‌లో పోలింగ్ పూర్తి కాగానే, ఆయన మరో సీటు వెతుక్కుంటారని జోస్యం చెప్పాను. అమేథీలో పోటీకి భయపడుతున్నందనే రాయబరేలి పారిపోతున్నారని చెప్పాను. ఎవరూ భయపడవద్దని వాళ్లు (కాంగ్రెస్) చెబుతుంటారు. భయపడ వద్దు, పారిపోవద్దు అని ఇవాళ వారికి నేను చెబుతున్నాను" అని పశ్చిమబెంగాల్ లోని బర్దమాన్‌లో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ మోదీ అన్నారు.


రాహుల్ నామినేషన్

అమేథీ, రాయబరేలి నుంచి కాంగ్రెస్ అభ్యర్థులుగా ఎవరు బరిలోకి దిగుతారనే సస్పెన్స్‌కు ఆ ఆపార్టీ శుక్రవారంనాడు తెరదించింది. రాయబరేలి అభ్యర్థిగా రాహు ల్‌ను, అమేథి అభ్యర్థిగా గాంధీ కుటుం బం సన్నిహితుడు కిషోరి లాల్ శర్మ పేరును ప్రకటించింది. ఆ వెంటనే రాయబరేలి నుంచి రాహుల్ నామినేషన్ వేశారు. సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, రాబర్ట్ వాద్రా సమక్షంలో మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో రాహుల్ నామినేషన్ వేశారు. రాహుల్‌కు చారిత్రాత్మకంగా, భావోద్వేగాల పరంగా అమేథీ కంటే రాయబరేలి సురక్షిత నియోజకవర్గంగా పార్టీ అధిష్ఠానం సుదీర్ఘ మంతనాల అనంతరం తుది నిర్ణయానికి వచ్చింది. సోనియాగాంధీ సైతం ఇటీవల తన ఫేర్‌ఫెల్ మెసేజ్‌లో, సుదీర్ఘ కాలం రాయబరేలి నియోజకవర్గం తనతోనే ఉందని, తన కుటుంబానికి ప్రజలు వెన్నుదన్నుగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. వయోభారం, ఆరోగ్య సమస్యల కారణంగా తాను ఎన్నికల్లో పోటీ చేయడం లేదన్నారు.




## 5500ఎంఏహెచ్ బ్యాటరీతో వివో వీ30ఈ లాంఛ్.. ధర ఎంతంటే..!

ఎ వివో భారత్‌లో తన వీ సిరీస్ లైనప్‌కు లేటెస్ట్ అడిషన్‌తో ముందుకొచ్చింది. 5500ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యంతో భారత్‌లో స్లిమ్మెస్ట్ స్మార్ట్‌ఫోన్‌ను లాంఛ్ చేసింది. ఈ స్మార్ట్‌ఫోన్ 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్882 ఓఐఎస్ మెయిన్ కెమెరా, స్టూడియో క్వాలిటీ ఆరా లైట్, ఫ్రంట్, రియర్ కెమెరాల్లో 4కే వీడియో రికార్డింగ్ సామర్థ్యంతో కస్టమర్లను ఆకట్టుకుంటుంది. రెండు వేరియంట్స్‌లో వివో వీ30ఈ మే 9 నుంచి వివిధ ప్లాట్‌ఫాంలపై అందుబాటులో ఉంటుంది. స్లీక్ డిజైన్, అద్భుత కెమెరా సామర్థ్యాలతో వివో వీ సిరీస్ గుర్తింపుపొందిందని వివో వీ30ఈ ఇదే ఒరవడిని కొనసాగిస్తుందని వివో ఇండియా కార్పొరేట్ స్ట్రేటజీ



హెడ్ గీతజ్ చన్నన వెల్లడించారు. స్లీక్ ఫ్రేమ్‌లో 5500ఎంఏహెచ్ బ్యాటరీతో వివో వీ30ఈ స్టనింగ్ డిజైన్, అత్యాధునిక కెమెరా టెక్నాలజీతో కస్టమర్లను కట్టిపడేస్తుందని అన్నారు.

# పెద్ద బ్యాటరీతో కియా ఈవీ6 ఫేస్‌లిఫ్ట్..

## త్వరలో గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరణ..?!

దక్షిణ కొరియా ఆటో మేజర్ కియా ఇండియా తన 'ఈవీ6 ఫేస్‌లిఫ్ట్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కారును త్వరలో అప్ డేట్ చేసేందుకు రంగం సిద్ధం చేసింది. 2025 ఈవీ6 ఎస్‌యూవీ ఎలక్ట్రిక్ కారును గ్లోబల్ మార్కెట్లలో కొన్ని వారాల్లో ఆవిష్కరించనున్నది. ఈవీ6 ఎస్‌యూవీలో డ్రైవింగ్ రేంజ్ పెంచడానికి భారీ బ్యాటరీ ప్యాక్‌తోపాటు పలు ఫీచర్లు జత చేసినట్లు తెలుస్తున్నది.

ఫ్రంట్, రేర్‌పై కంపెనీ కారు మోడల్ పాక్షిక వివరాలు ఉంటాయని తెలుస్తున్నది. హెడ్ లైట్, టెయిల్ లైట్ కొత్తగా అప్ డేట్ చేశారు. కొత్తగా 'స్టార్ మ్యాప్ సిగ్నేచర్ లైటింగ్'తోపాటు హెడ్ లైట్ యూనిట్ చుట్టూ రాప్ అరౌండ్ ఎలిమెంట్‌తోపాటు ఎల్ఈడీ డే టైం రన్నింగ్ లైట్స్ ఉంటాయి. ప్రస్తుత ఈవీ6 కారులో కంటే తక్కువ కెపాసిటీ గల ఎల్ఈడీ హెడ్ లైట్ ఉంటుంది.

బంపర్, గ్రిల్లె డిజైన్‌లోనూ మార్పులు ఉంటాయని తెలుస్తున్నది. రీఫ్రెష్డ్ డిజైన్‌తోపాటు కనెక్టెడ్ ఎల్ఈడీ టెయిల్ లైట్స్, ఈచ్ ఎండ్ యారో సిగ్నేచర్, ఫ్రెష్ డిజైన్‌తో రేర్‌లో బంపర్, రీ డిజైన్డ్ అల్లాయ్ వీల్స్ వస్తున్నాయి. రీడిజైన్డ్ స్టీరింగ్ వీల్, న్యూ ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, మరిన్ని సేఫ్టీ, కంఫర్ట్ ఫీచర్లు ఉంటాయి.




ఇంకా కియా ఈవీ6 ఫేస్‌లిఫ్ట్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కారులో ఇంతకుముందు హ్యుండాయ్ ఐయానిక్ 5లో వినియోగించిన 84కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ వాడతారని తెలుస్తుంది. సింగిల్ చార్జింగ్‌తో 700కి.మీ పై చిలుకు దూరం ప్రయాణించే కెపాసిటీ గల జీటీ లైన్, జీటీ లైన్ ఏడబ్ల్యూడీ వేరియంట్లను భారత్ మార్కెట్లో విక్రయిస్తుంది. కియా ఈవీ6 ఎలక్ట్రిక్ ఎస్ యూవీ కారు ధర రూ.60.95 లక్షలతో ప్రారంభమై, టాప్ హై ఎండ్ వర్షన్ కారు ధర రూ.65.95 లక్షలు పలుకుతుంది. కియా ఇండియా నుంచి వస్తున్న తొలి డెడికేటెడ్ ఈవీ మోడల్ 'ఈవీ6 ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ' మొదటిది. ఈ-జీఎంపీ ప్లాట్ ఫామ్ బేస్డ్?గా ఈ కారు రూపుదిద్దుకున్నది.

# మరో 200 మంది ఉద్యోగులను తొలగించిన గూగుల్!




న్యూఢిల్లీ: టెక్ దిగ్గజం, ప్రముఖ సెర్చ్‌ఇంజిన్ గూగుల్‌లో ఉద్యోగుల తొలగింపు కొనసాగుతున్నది. కాస్ట్ కటింగ్ పేరుతో పైథాన్ టీమ్ మొత్తాన్ని ఎత్తేసిన గూగుల్ తాజాగా సుమారు 200 మందిపై వేటువేసింది. వీరంతా కోర్ టీమ్‌లో సభ్యులని, గత నెల 25కు ముందే వీరందరిని తొలగించినట్లు ఓ నివేదిక పేర్కొంది. వీరిలో కాలిఫోర్నియా, సన్నీవేల్‌లోని ఆఫీసుల్లోని ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఉద్యోగులు కూడా ఉన్నారని తెలిపింది. అమెరికా వెలుపల చౌకగా ఉద్యోగులు లభిస్తుండటంతో ఈ పోజిషన్లను భారత్, మెక్సికోకు బదిలీ చేయనున్నట్లు సమాచారం.

ఇప్పటికే పైథాన్, ఫ్లట్టర్, డార్ట్‌లపై పనిచేసే బృందాల్లోని చాలా మంది ఉద్యోగులను గూగుల్ కంపెనీ తొలగించింది. వారికి కంపెనీలోనే ఇతర ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనే అవకాశం కల్పించామని గూగుల్ అధికార ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. కాగా, ప్రపంచవ్యాప్తంగా దిగ్గజ టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతల పర్వం కొనసాగుతున్నది. ఈ ఏడాది ఇప్పటి వరకు టెక్ రంగంలో ఉద్యోగాల కోల్పోయిన వారి సంఖ్య 70 వేలు దాటింది. ఉద్యోగులను తీసేసిన సంస్థల జాబితాలో టెక్ దిగ్గజాలైన గూగుల్‌తోపాటు అమెజాన్, యాపిల్, ఇంటెల్, టెస్లా వంటి సంస్థలు ఉన్నాయి. ఎలాన్ మస్క్‌కు చెందిన కార్ల తయారీ సంస్థ టెస్లా పలు విభాగాల్లోని వేలాది మంది ఉద్యోగులపై వేటు వేసింది.

అమ్మకాలు తగ్గిన నేపథ్యంలో ఖర్చులను అదుపులో ఉంచుకోనేందుకు ప్రపంచవ్యాప్తంగా 10 శాతం ఉద్యోగులను తొలగించాలన్న లక్ష్యంలో భాగంగా ఈ చర్య చేపట్టిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. యాపిల్‌లో స్పెషల్ ప్రాజెక్టు గ్రూపులోని 614 మంది ఫైర్ అయ్యారు.

వీరిలో కొంత మంది ప్రస్తుతం రద్దయిన సెల్ఫ్-డ్రైవింగ్ కారు ప్రాజెక్టుకు చెందిన వారు. క్లౌడ్ కంప్యూటింగ్ డివిజన్‌లో అమెజాన్ వందలాది మందిని తొలగించింది. ఎడ్యుటెక్ కంపెనీ బైజూస్ దాదాపు 500 మందిపై వేటు వేసింది.




# ఎఫ్‌పీఐలు వెనక్కి..

## తరలిపోయిన రూ. 8,700 కోట్ల పెట్టుబడులు

న్యూఢిల్లీ, మే 1: వరుసగా రెండు నెలలపాటు దేశీయ ఈక్విటీ మార్కెట్లలో భారీగా నిధులు చొప్పించిన విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఏప్రిల్ నెలలో మాత్రం రూ.8,700 కోట్ల పెట్టుబడులను తరలించుకుపోయారు. అమెరికా బాండ్ ఈల్డ్ రేట్లు భారీగా పెరగడం ఇందుకు కారణం. మార్చి నెలలో నికరంగా రూ.35 వేల కోట్లు, ఫిబ్రవరిలో రూ.1,539 కోట్ల పెట్టుబడులు పెట్టిన ఎఫ్ఐఐలు..ఆ తర్వాతి నెలలో మాత్రం భారీగా వెనక్కి తీసుకున్నారు. మొత్తంమీద ఈ ఏడాది ఇప్పటి వరకు ఈక్విటీ మార్కెట్లోకి రూ.2,222 కోట్లు, డెబిట్ మార్కెట్లలోకి రూ.44,908 కోట్ల పెట్టుబడులు పెట్టారు.

ఫెడ్ వడ్డీరేట్లు యథాతథమే!

అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను యథాతథంగా ఉంచింది. రెండు రోజులపాటు ఇక్కడ జరిగిన ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ(ఎఫ్‌వోఎంసీ) సమావేశమై వడ్డీరేట్లను యథాతథంగా 5.25 శాతం నుంచి 5.50 శాతంగా ఉంచుతూ నిర్ణయం తీసుకున్నది. దీంతో వడ్డీరేట్లు యథాతథంగా ఉండటం ఇది ఆరోసారి.


# బంగారం ధర రూ.2 లక్షల మార్కును తాకనుందా..?..

న్యూఢిల్లీ/ముంబై, మే 1: తులం బంగారం ధర రూ.2 లక్షల మార్కును తాకబోతున్నదా?.. దేశీయ గోల్డ్ మార్కెట్‌ను ఈ అంచనా ఇప్పుడు షేక్ చేస్తున్నది. అవును.. ప్రస్తుతం రికార్డు స్థాయి దరిదాపుల్లో కదలాడుతున్న పసిడి రేట్లు.. ముున్ముందు మరింత పెరుగుతాయంటున్నారు. ఈ క్రమంలోనే 10 గ్రాముల 24 క్యారెట్ పుత్తడి విలువ లక్ష రూపాయలు కాదు.. ఏకంగా రూ.2 లక్షలు పలుకుతుందని ట్రేడింగ్ వర్గాలు చెప్తుండటం గమనార్హం.

ఇదీ లెక్క..గడిచిన 9 ఏండ్లలో భారతీయ మార్కెట్‌లో బంగారం ధర మూడింతలైంది. 2015లో 10 గ్రాములు రూ.24,740గా ఉన్నది. కానీ ఇప్పుడు రూ.75,000కు అటుఇటుగా వచ్చింది. అంటే 2015తో పోల్చితే 2024కల్లా మూడింతలు పెరిగింది. అలాగే 2006లో తులం రూ.8,250గా నమోదైంది. అక్కడి నుంచి 9 ఏండ్లకు ఇది మూడింతలై.. 2015లో రూ.25,000 మార్కును సమీపించింది. ఈ నేపథ్యంలోనే వచ్చే 7 నుంచి 12 ఏండ్లలో తులం పసిడి ధర దేశీయ మార్కెట్‌లో రూ.2 లక్షల్ని దాటేస్తుందని మార్కెట్‌లో గట్టిగా వినిపిస్తున్నది. నిజానికి రోజులు గడుస్తున్నకొద్దీ బంగారం ధరలు గణనీయంగా పెరుగడానికి కారణం.. పుత్తడిని కేవలం ఓ ఖరీదైన అలంకరణ సాధనంగానేగాక పెట్టుబడిగా చూసేవారు ఎక్కువైపోవడమే. 1987లో 10 గ్రాములు రూ.2,570గా ఉన్నది. 19 ఏండ్ల తర్వాత 2006లో ఇది దాదాపు మూడింతల ధరకు చేరింది. కానీ ఆ తర్వాత ధరలు పరుగులు పెట్టడాన్ని గమనిం చవచ్చు. ఇందుకు కారణం మదుపరులలో మారిన ఆలోచనా వైఖరేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ధోరణి ఇంకా పెరుగుతూపోతే 2030కల్లా తులం బంగారం రేటు రూ.2 లక్షలకు చేరువ కావడం ఖాయమేనన్న అంచనాలు బలంగా ఉన్నాయి.

### గత ఐదేండ్లలో..

గత ఐదేండ్లలో బంగారం ధరలు రివ్వున ఎగిసి పడటానికి వెనుక అనేక కారణాలు, అంశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ బలహీనపడటం, భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులు, కరోనా మహమ్మారితో ఏర్పడ్డ పరిణామాలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటివి గోల్డ్ రేటు వృద్ధిలో 75 శాతానికి కారణమయ్యాయి. ఈ 3.3 ఏండ్లలోనే తులం ధర రూ.40,000 నుంచి రూ.70,000 దాటేసింది. అంతకుముందు 2014 నుంచి 2018 వరకు పెరిగింది 12 శాతమే. రూ.28,000 నుంచి రూ.31,250కి చేరింది. కానీ ఆ తర్వాత రాకెట్ వేగాన్ని అందుకోవడం



గమనించవచ్చు. అప్పుడే కరోనా, యుద్ధం, అనిశ్చితి, రూపీ నష్టాలు బాగా పెరిగాయి.

నిపుణుల మాట..

దేశ, విదేశీ స్టాక్ మార్కెట్లతోపాటు ఇతర పెట్టుబడులకు ప్రత్యామ్నాయ మార్గంగా మదుపరులకు కనిపిస్తున్నది బంగారమే. గోల్డ్‌ను ఓ సురక్షిత పెట్టుబడి సాధనంగా అంతా భావిస్తున్నారు మరి. అయినప్పటికీ ఆయా అంశాలు దీన్ని ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. కానీ ఇతర ఇన్వెస్ట్‌మెంట్లతో చూస్తే తక్కువ రిస్క్ ఉంటున్నది. దీంతో బంగారంపై పెట్టుబడులు భవిష్యత్తులో ఆకర్షణీయ లాభాలనే అందిస్తాయని ఎక్స్‌పర్ట్స్ పేర్కొంటున్నారు. అయితే పెట్టుబడుల్లో వైవిధ్యాన్ని కనబరుస్తూ ముందుకెళ్తే మరింత లాభాలను పొందవచ్చని, కనుక ఇన్వెస్ట్‌మెంట్ పోర్ట్‌ఫోలియోను మార్కెట్ నిపుణుల సలహాతో తీర్చిదిద్దుకోవాలని సూచిస్తున్నారు.



## ధోనీ రనౌట్.. నెట్టింట జితేశ్ శర్మపై ట్రోలింగ్

ఐపీఎల్ 17వ సీజన్‌లో తొలిసారి ఎంఎస్ ధోనీ (%మీా ఇష్ట్రశీఅఱ%) ఔట్ కావడంతో 'కెప్టెన్ కూల్' అభిమానులు నెట్టింట కామెంట్లతో చెలరేగిపోయారు. అందుకు కారణమైన పంజాబ్ వికెట్ కీపర్ జితేశ్ శర్మను ట్రోలింగ్‌తో వేధింపులకు గురి చేశారు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన చెన్నై ఇన్నింగ్స్‌లోని చివరి బంతిని ధోనీ బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా బాదాడు. బౌండరీ వెళ్తున్న బంతిని హర్షల్ పటేల్ అద్భుతంగా అడ్డుకొని వికెట్ కీపర్ వైపు విసిరాడు. అప్పటికే సింగిల్‌ను పూర్తి చేసిన ధోనీ.. రెండో రన్ కోసం ఫాస్ట్‌గానే పరుగెత్తాడు. కానీ, జితేశ్ శర్మ వెంటనే వికెట్లను గిరాటేశాడు. ధోనీ మాత్రం చివరి బంతి కావడంతో ఆగకుండానే డగౌట్ వైపు వెళ్లిపోయాడు. థర్డ్ అంపైర్ ఔట్‌గా ప్రకటించాడు. అయితే, జితేశ్ శర్మ ఇలా చేయడం వల్లే తమ అభిమాన ఆటగాడు ఔట్ అయినట్లు ధోనీ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెట్టారు.

"నువ్వు వరల్డ్ కప్ టోర్నీకి ఎంపిక కాకపోవడమే మంచిదైంది. నువ్వు 'తలా' ధోనీని రనౌట్ చేశావు. ఆ ఒక్క పరుగు ఇస్తే వ్యత్యాసం ఏమైనా ఉంటుందా?"

## పక్క వారిపై ఆ భావన ఉంటే ఈగోలు అడ్డురావు

శోభితా ధూళిపాళ్ల

: ప్రస్తుతం హాలీవుడ్‌లోనూ అవకాశాలు అందుకుంటూ తన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్నారు నటి శోభితా ధూళిపాళ్ల గత కొన్ని రోజులుగా ఆమె పేరు నిత్యం వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఇండస్ట్రీకి చెందిన ఓ ప్రముఖ నటుడితో ఆమె డేటింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈనేపథ్యంలో తాజాగా ఆమె ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రేమపై తన అభిప్రాయాన్ని తెలిపారు. తాను ఎప్పుడూ ప్రేమలో ఉంటానన్నారు. తన జీవితంలో ప్రేమ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. 'నన్ను చూస్తే ఎంతో కఠినంగా ఉన్నట్లు కనిపిస్తాను. చాలా స్ట్రాంగ్ అని, నా భావాలు స్వతంత్రంగా ఉంటాయని అందరూ భావిస్తారు. ఇప్పటివరకు సినిమాల్లో నేను చేసిన పాత్రలు కూడా అలాంటివే. అందుకే నాపై అందరిలో ఆ భావం ఏర్పడింది. కానీ, వ్యక్తిగతంగా నేను దీనికి పూర్తి వ్యతిరేకిని. ఎప్పుడూ పక్కవారిపై ఆధారపడతాను. చిన్న ఆనందాలకే పొంగిపోతాను. నా దృష్టిలో స్వచ్ఛమైన భావోద్వేగమంటే భక్తిభావం మాత్రమే. పక్కవారిపై ఆ భావన ఉంటే ఈగోలు పని చేయవని నేను నమ్ముతాను' అని వివరించారు. నిర్మాతలే కావాలని రూమర్స్ సృష్టించేవారు.. : సోనాలి బింద్రే ఇటీవల శోభిత 'మంకీ మ్యాన్' అనే హాలీవుడ్ చిత్రంతో ఆకట్టుకున్నారు. దేవ్ పటేల్ స్వీయ దర్శకత్వంలో ఇది రూపొందింది. ఇందులో శోభిత నటనకు ప్రశంసలు దక్కాయి. తన హాలీవుడ్ ప్రయాణం గురించి ఇటీవల ఆమె మాట్లాడుతూ.. 'నేను సవాళ్లతో కూడిన పాత్రలు చేయడానికి ఎప్పుడూ భయపడను. కొత్త కథలను ఎంచుకోవడంపై దృష్టి పెడతాను. విభిన్నమైన స్క్రిప్ట్ ఉంటే భాషతో సంబంధం లేకుండా నటిస్తాను.



## నిర్మాతలే కావాలని రూమర్స్ సృష్టించేవారు

..– సోనాలి బింద్రే

: పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన సోనాలి బింద్రే.. సుదీర్ఘ విరామం తర్వాత ప్రేక్షకుల ముందుకు వచ్చారు. 'ది బ్రోకెన్ న్యూస్' సీజన్2తో ఆకట్టుకున్నారు.

ఈ వెబ్ సిరీస్ ప్రమోషన్‌లో భాగంగా మాట్లాడుతూ.. 90ల్లో సినిమా పరిస్థితులను గుర్తుచేసుకున్నారు. అప్పటి నిర్మాతలపై సంచలన వ్యాఖ్యలు చేశారు.

'1994లో నేను ఇండస్ట్రీలోకి వచ్చాను. ఇప్పటితో పోలిస్తే అప్పటి పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉండేవి. ఎంతోమంది సహనటులతో నాపై రూమర్స్ సృష్టించారు. వాటిల్లో ఒక్కటి కూడా నిజం లేదు. ఇప్పటికీ ఈ చెత్త ట్రెండ్ ఇండస్ట్రీలో కొనసాగుతూనే ఉంది. 90ల్లో సినిమా నిర్మాతలే హీరో–హీరోయిన్ల మధ్య ఇలాంటివి క్రియేట్ చేసేవారు. వాటిని మీడియా వాళ్లకు చెప్పేవాళ్లు. వాళ్ల సినిమాల ప్రమోషన్స్ కోసమే ఇలా చేసేవారు. అది తెలిశాక నేను ఆశ్చర్యపోయాను' అని చెప్పారు.

ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో సన్నగా ఉన్నందుకు అందరూ హేళన చేసేవారని సోనాలి తెలిపారు. 'నేను పరిశ్రమలోకి వచ్చినప్పుడు హీరోయిన్లు కొంచెం బొద్దుగా ఉండేవారు. వాళ్లతో పోలిస్తే నేను సన్నగా ఉండేదాన్ని. కొందరు నిర్మాతలు ఈ విషయాన్ని నా మొహం మీదే చెప్పేవారు. వాటిని నేనేం పట్టించుకోలేదు. ఎందుకంటే నేను ఇండస్ట్రీకి రావాలని ఎప్పుడూ అనుకోలేదు. నటనలో, డ్యాన్స్‌లో ఎలాంటి శిక్షణ తీసుకోలేదు. ఇక్కడకు వచ్చాకే అన్ని నేర్చుకున్నా. స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతానని అనుకోలేదు' అన్నారు.



## బాక్.. తమన్నా రాశీఖన్నాల హారర్ మూవీ ఎలా ఉంది



బీ చిత్రం: బాక్‌బీ నటీనటులు: సుందర్ సి., తమన్నా, రాశీఖన్నా, యోగిబాబు, వీటీవీ గణేశ్, శ్రీనివాసరెడ్డి, వెన్నెల కిషోర్, కోవై సరళబీ సంగీతం: హిప్‌హాప్ తమిళబీ సినిమాటోగ్రఫీ: కృష్ణస్వామిబీ ఎడిటింగ్: ఫెన్నీ ఓలీవర్‌బీ నిర్మాత: ....... రచన, దర్శకత్వం: సుందర్ సి.బీ విడుదల: 03-05-2024తమిళంలో 'అరణ్మణై' పేరుతో ఫ్రాంచైజీ చిత్రాల్ని రూపొందిస్తున్నారు సుందర్.సి. అవి తెలుగులోనూ అనువాదమవుతూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నాయి. చంద్రకళ, రాజ్ మహల్ తదితర చిత్రాలు అందులో ఉన్నాయి. ఆ ఫ్రాంచైజీలో భాగంగా రూపొందిన నాలుగో చిత్రమే 'బాక్'. తెలుగులోనూ అదే పేరుతో విడుదలైంది. మరి ఈ చిత్రం ఎలా ఉంది? గతంలో వచ్చిన సినిమాల్లా భయపెట్టిందా లేదా?

కథేంటంటే: శివశంకర్ (సుందర్.సి) ఓ న్యాయవాది. అతని సోదరి శివాని (తమన్నా). తన మనసుకు నచ్చిన వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంటుంది శివాని. అది కన్నవాళ్లకి మింగుడు పడదు. దాంతో ఇంట్లో నుంచి వెళ్లిపోమంటారు. శివాని భర్త, పిల్లలతో కలిసి కన్నవాళ్లకి దూరంగా బతుకుతుండగా... ఉన్నట్టుండి ఆత్మహత్యకి పాల్పడుతుంది. ఆమె భర్త కూడా అనుమానాస్పద స్థితిలో మరణిస్తాడు. ఈ పరిణామాలపై శివశంకర్‌కి అనుమానాలు రేకెత్తుతాయి. తన సోదరి ఆత్మహత్య చేసుకోదని గట్టిగా నమ్ముతాడు. ఆ ఇద్దరి మరణాల వెనక కారణాల్ని తెలుసుకునేందుకు రంగంలోకి దిగుతాడు. ఆ క్రమంలో ఎలాంటి విషయాలు తెలిశాయి? శివాని నిజంగానే ఆత్మహత్య చేసుకుందా లేక హత్యనా? ఈ పరిణామాల వెనక బాక్ అనే దుష్టశక్తి ప్రమేయం ఏమిటి? తన చెల్లెలు మరణానికి కారకులైన వాళ్లపై శివశంకర్ ఎలా ప్రతీకారం తీర్చుకున్నాడు? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

## శరవేగంగా 'కన్నప్ప'.. ఆ పాత్ర షూటింగ్ పూర్తి




: మంచు విష్ణు ప్రధాన పాత్రలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న ఫాంటసీ డ్రామా 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. అగ్రతారలు నటిస్తోన్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఇందులోని ఓ కీలకపాత్రకు సంబంధించిన చిత్రీకరణ పూర్తయింది. ఈ విషయాన్ని తెలుపుతూ మంచు విష్ణు పోస్ట్‌పెట్టారు. బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ 'కన్నప్ప'తో టాలీవుడ్‌కు ఎంట్రీ ఇస్తోన్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 16న ఆయన ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొన్నారు. తాజాగా ఆ పాత్రకు సంబంధించిన చిత్రీకరణ పూర్తయింది. ఈసందర్భంగా ఆయనతో దిగిన ఫొటోలను మంచు విష్ణు ( పంచుకున్నారు. 'షూటింగ్ అద్భుతంగా, సరదాగా జరిగింది. ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మీతో కలిసి మరిన్ని ప్రాజెక్ట్‌ల్లో వర్క్ చేసేందుకు ఎదురుచూస్తున్నా' అని రాసుకొచ్చారు. అయితే, అక్షయ్ ఇందులో ఏ పాత్రలో కనిపించనున్నారనే విషయాన్ని మాత్రం చిత్రబృందం ఇప్పటివరకు వెల్లడించలేదు.

మరోవైపు ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో జోరుగా ప్రచారమవుతోంది. స్టార్ హీరోయిన్ తమన్నా ఇందులో ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సిఉంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న ఈ చిత్రంలో అగ్ర కథానాయకులు మోహన్ బాబు, మోహన్ లాల్, శివరాజ్‌కుమార్, శరత్‌కుమార్ నటిస్తున్నారు. విష్ణు టైటిల్ రోల్ పోషిస్తుండగా.. ప్రభాస్, నయనతారలు కీలక పాత్రల్లో నటించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో భరతనాట్యంలో నిష్ణాతురాలైన ప్రీతి కథానాయికగా కనిపించనున్నారు.

## మనీషా కోయిరాలాతో ఓరల్ సెక్స్ సీన్.. ఎంటీ దరిద్రం?

బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కించిన ప్రతిష్ఠాత్మకమైన వెబ్‌సిరీస్ హీరామండి. మనీషా కోయిరాలా, సోనాక్షి సిన్హా, అదితి రావు హైదరి వంటి స్టార్ నటీనటులతో చాలా గ్రాండ్‌గా ఈ వెబ్‌సిరీస్‌ను తెరకెక్కించారు.పాకిస్థాన్‌కు స్వాతంత్రం రావడానికి ముందు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఉన్న హీరామండి అనే వేశ్యవాటికలో జరిగిన సంఘటనలను సంజయ్ లీలా భన్సాలీ తెరపై అద్భుతంగా చూపించారు. ఇది వేశ్యలకు సంబంధించిన వెబ్ సిరీస్ కావడంతో కొన్ని అసభ్యకరమైన సన్నివేశాలు కూడా ఉంటాయి.అయితే.. ఈ వెబ్‌సిరీస్‌లో మనీషా కోయిరాలా.. శేఖర్ సుమన్‌ల మధ్య ఓ శృంగారభరితమైన సన్నివేశం ఉంది. శేఖర్ సుమన్..

మనీషా కోయిరాలాతో ఓరల్ సెక్స్ చేస్తున్నట్లు చూపించారు. ఇలాంటి సన్నివేశాలను చూపించడమే తప్పు అంటుంటే.. దీని గురించి శేఖర్ సుమన్ మీడియా ముందు గొప్పగా చెప్పుకోవడం గమనార్హం. ఒక్క టేక్‌లోనే ఆ సన్నివేశాన్ని తెరకెక్కించామని అందుకు సంజయ్ కూడా మెచ్చుకున్నారని తెలిపారు.

ఈ సినిమాలో శేఖర్ సుమన్ నవాబ్ జుల్ఫికర్ అనే పాత్రలో నటించారు. పల్లకిలో మనీషా కోయిరాలా వెళ్తుండగా.. తాగున్న శేఖర్ సుమన్ అదే పల్లకి ఎక్కుతాడు. తాగిన మైకంలో ఆమెతో శృంగారం చేయాలనుకుంటాడు. అయితే ఆ మైకంలో మనీషా ఎక్కడ కూర్చుందో తెలీక గాల్లో శృంగారం సన్నివేశంలో నటించాడు. ఇలాంటి సన్నివేశాన్ని ఇప్పటివరకు ఎవ్వరూ చేసి ఉండరని.. నచ్చకపోతే చూడకండి అని శేఖర్ మీడియా ద్వారా వెల్లడించారు.

